

# ఎల్లో సింగం

YELLOW SINGAM


డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 239 | పేజీలు 24 | వేల 4/- | శనివారం 16 ఆగష్టు 2025




# మహిళలకు అన్నగా ఇచ్చిన వరం 'స్త్రీ శక్తి'

- అద్భుత వరం.. ఆడబిడ్డకు ఉచిత బస్సు ప్రయాణం!
- చిత్తూరు నుంచి శ్రీకాకుళం దాకా.. ఎక్కడికైనా ఉచితం
- 2.62 కోట్ల మహిళలకు లాభం.. రూ.1,942 కోట్లు ఖర్చు
- ఆర్టీసీ బస్సుల్లో 74% వరకూ ఉచిత ప్రయాణ అవకాశం
- చంద్రబాబు, పవన్, లోకేష్ బస్సులో కలిసి ప్రారంభం
- ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు
- ఆటో డ్రైవర్లకూ న్యాయం హామీ: సీఎం ప్రకటన
- జీపీఎస్‌తో ట్రాకింగ్.. ఇంటి దాకా భద్రతా ప్రయాణం
- చార్జీలేమీ లేవు.. కానీ గౌరవం మాత్రం గరిష్ఠం!
- పల్లె నుంచి పట్నం వరకూ.. ఉపాధి, వైద్యం, చదువు కోసం ఉచిత రవాణా
- స్త్రీ శక్తి పథకం ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్‌కు ఆర్టీసీ బస్సులో సీఎం ప్రయాణం
- సీఎంతో కలిసి ప్రయాణించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ అధ్యక్షుడు మాధవ్



మీ ఆడబిడ్డల భవిష్యత్తు నా బాధ్యత. మీ ఇంటి మహిళలు భయపడకుండా, ఖర్చు లేకుండా ప్రయాణించాలనే సంకల్పంతోనే ఈ స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చాం. మీరు నన్ను సీఎంగా చేయలేదు. అన్నగా నమ్మారు. ఇప్పుడు నేను అన్నగా మీరు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాను. బస్సు ఛార్జీలు తీసుకోకుండా, గౌరవాన్ని అందిస్తూ, మీ ఇంటి తలబిడ్డలకు రక్షణ కల్పించేది మా ప్రభుత్వమే.

*- సీఎం చంద్రబాబు నాయుడు*

# స్త్రీ శక్తి... సమాజ శక్తి!

- స్త్రీ శక్తితో మార్పు మొదలవుతుంది!
- మద్యం తాగిన వాడు కాదు... మహిళల భవిష్యత్ కాపాడినవాడే నాయకుడు!
- ఇంట్లో మహిళలను గౌరవించని వారు... మహిళా సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదు
- చట్టాలు కాదు... చైతన్యం ద్వారా మహిళల భద్రత!
- నైతిక విలువల బోధనపై లోకేష్ దృఢ అభిప్రాయం
- మహిళలను అవమానించే సినిమాలకు బ్రేక్ వేయాలి
- వివేకం కలిగిన మహిళలు.. అభివృద్ధికి మూలస్తంభాలు!
- అమ్మ-చెల్లి గురించి మాట్లాడే ముందు... గౌరవించడం నేర్చుకోండి
- అవకాశాలు ఇస్తే మహిళలు అద్భుతాలు చేస్తారు



- డబుల్ ఇంజన్ సర్కార్‌తో మహిళలకు అభివృద్ధి బాటలో తొలి అడుగు
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్

# అవినీతికి విరామం.. అభివృద్ధికి ప్రారంబం!

- అహింసే అసలైన ఆయుధం
- మనది గుడ్ ఎకానమీ.. మోదీ పవర్ మిస్సైల్
- స్వాతంత్రోద్యమంలో గుంటూరు జిల్లా చెరగని ముద్ర
- చీకటి పాలన తర్వాత వెలుగు వైపు తొలి అడుగు
- విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- సూపర్ సిక్స్ - సూపర్ హిట్
- జాతీయ గర్వానికి ఆంధ్ర గుణపాఠం
- ఏడాదిలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- స్వాతంత్రోద్యమ వేడుకల్లో మంత్రి నారా లోకేష్



# మాటలు కాదు.. మార్పు సాధించాం!

స్వాతంత్ర్య దినోత్సవాన సీఎం చంద్రబాబు స్పష్టం



- సూపర్ సిక్స్‌తో ప్రజల జీవితం సూపర్ సెట్
- ఐదు సంతకాల అమలుపై స్పష్టత.. సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం
- విధ్వంస పాలనకు ముగింపు.. వికాస మార్గంలో నూతన ఆదాయం
- బనకచర్లపై రాష్ట్ర హక్కులకు స్పష్టమైన పదజాలం.. పైపల్లె మాటలకు ధీటుగా ప్రత్యుత్తరం
- రాజకీయ ముసుగులో నేరాలు.. వైసీపీ పాలనపై బలమైన విమర్శలు
- భారత్ ది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అన్న సీఎం చంద్రబాబు
- సెమీకండక్టర్ యూనిట్, కేంద్ర సహకారంపై ధన్యవాదాలు.. అభివృద్ధికి ఫెడరల్ బలం
- శాంతి భద్రతలపై తూర్పు జిల్లాల వరకు స్పష్టమైన చర్యలు
- ప్రతి శాఖపై ప్రగతి శకటాలు.. ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా వేదికపై ప్రదర్శన




# మహిళలకు అన్నగా ఇచ్చిన వరం 'స్త్రీ శక్తి'

- చిత్తూరు నుంచి శ్రీకాకుళం దాకా.. ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం!
- 2.62 కోట్ల మహిళలకు లాభం.. రూ.1,942 కోట్లు ఖర్చు
- ఆర్టీసీ బస్సుల్లో 74% వరకూ ఉచిత ప్రయాణ అవకాశం
- ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు
- ఆటో డ్రైవర్లకూ న్యాయం హామీ: సీఎం ప్రకటన
- జీపీఎస్‌తో ట్రాకింగ్.. ఇంటి దాకా భద్రతా ప్రయాణం
- చార్జీలేమీ లేవు.. కానీ గౌరవం మాత్రం గరిష్ఠం!
- పల్లె నుంచి పట్నం వరకూ.. ఉపాధి, వైద్యం, చదువు కోసం ఉచిత రవాణా
- స్త్రీ శక్తి పథకం ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్‌కు ఆర్టీసీ బస్సులో సీఎం ప్రయాణం
- సీఎంతో కలిసి ప్రయాణించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**విజయవాడ, ఆగస్టు 15(ఎల్లో సింగం):** 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్వాతంత్ర్యం దినోత్సవం రోజున ఈ స్త్రీశక్తి పథకానికి శ్రీకారం చుట్టామని, మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోందని వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించామన్నారు.
మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు వారి గౌరవాన్ని పెంచడం కోసం ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. సూపర్ 6 హామీల్లో ప్రతిష్టాత్మక స్త్రీ శక్తి పథకాన్ని ఉండవల్లి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధియక్షుడు మాధవ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టికెట్‌ను అందించారు. ఉండవల్లి నుంచి మహిళలతో కలిసి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ప్రయాణించారు.
దారి పొడవునా వివిధ బస్ స్టాప్ లలో ప్రజలు, ప్రత్యేకించి మహిళలు స్వాగతం పలికారు. బస్సుల్లో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లతో కరచాలనం చేసేందుకు బస్ వెంబడి పరుగులు పెట్టారు. బస్సులో ప్రయాణిస్తున్నంత సేపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ మహిళలతో మాట్లాడారు. వాళ్ల స్థితిగతులతో పాటు.. ఉచిత బస్ ప్రయాణం వల్ల ఎంత వరకు మేలు కలుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ బస్టాండ్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

### ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

'ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కొన్ని సీట్లు రిజర్వ్ విధానం చేశాం. ఇప్పుడు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నాను. ఇకపై ప్రతి ఆడబిడ్డ ఉచిత బస్సు ప్రయాణం చేయొచ్చు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లొచ్చు. మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించాను. దారి పొడవునా పలువురు మహిళలతో మాట్లాడాను. వారి మాటలు విన్న తర్వాత ఆడబిడ్డలకు మంచి చేశామన్న తృప్తి కలిగింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అన్నగా ఇస్తున్న వరం

'ఉచిత బస్సు ప్రయాణం ఆడబిడ్డలకు అన్నగా నేను ఇస్తున్న వరం. రాష్ట్రంలోని 2.62 కోట్ల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. ఈ పథకం అమలుకు నెలకు రూ.162 కోట్లు, ఏడాదికిరూ.1,942 కోట్లు వ్యయం చేస్తున్నాం. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఏ బస్సు ఎక్కినా ఎంత దూరం వెళ్లినా ఒక్క రూపాయి కూడా చెల్లించక్కర్లేదు. రాష్ట్రంలో ఏపీఎస్ ఆర్టీసీ ప్రస్తుతం 11,449 బస్సులు నిర్వహిస్తుండగా అందులో మహిళలు 8,458 బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు వీలు కల్పించాం. స్త్రీ శక్తి పథకం ద్వారా 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు.
ప్రతీ తల్లీ అత్తింటిలోని తన కూతుర్ని ఉచిత బస్సులో వెళ్లి చూసి రావొచ్చు. ప్రతీ కోడలూ, అత్తతో కలిసి ఉచిత బస్సులో మార్కెట్‌కు వెళ్లి రావొచ్చు. ప్రతి మహిళా, ప్రతి యువతీ ఉద్యోగానికి, విధులకు ఛార్జీ లేకుండా వెళ్లవచ్చు. వృద్దులు హాయిగా దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లవచ్చు. చిరు వ్యాపారులు వారి ఉత్పత్తులకు డిమాండ్ ఉన్న ప్రాంతానికి వెళ్లి మంచి ధరకు అమ్ముకోవచ్చు. నరేగా పనులకు, కూలీ పనులకు వెళ్లే మహిళలు తమ ఉపాధి కోసం ఉచిత ప్రయాణం చేసి డబ్బు ఆదా చేయొచ్చు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మహిళలకు ఆర్థిక భరోసా

'ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. ఉపాధి కోసం ఒక ఊరు నుంచి ఇంకో ఊరుకు వెళ్లి వ్యాపారం చేసుకునే మహిళలకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుంది. ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ కోసం పట్టణాలకు వెళ్లే వారికి పథకం నిజమైన ఆర్థిక శక్తిగా ఉంటుంది. బస్సులో ప్రయాణించే మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారు, టిక్కెట్ ధర ఎంత? రాయితీ ఎంత ఇస్తున్నామనే వివరాలతో టిక్కెట్ ఇస్తారు. టిక్కెట్ ధర ఎంత ఉన్నా 100 శాతం రాయితీ కల్పిస్తున్నాం. ఈ పోస్ మిషన్ ద్వారా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' వస్తుంది. మీ ప్రయాణ వివరాలు తెలిపేందుకే మాత్రమే ఈ టిక్కెట్ ఇస్తున్నాం. బస్సులో ఎలాంటి ఛార్జీ వసూలు చేయరు' అని సీఎం స్పష్టం చేశారు.

### డోర్ పికప్ సర్వీసులు పెంపు

'ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. ఆర్టీసీ సామర్థ్యాన్ని పెంచుతున్నాం. రాష్ట్రంలోని 129 డిపోలు, 423 బస్ స్టేషన్లు, 4 జోనల్ వర్క్‌షాపులు... ఇలా మొత్తం వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. ఇకపై బస్ స్టార్ట్ అయిన తర్వాత నుంచి గమ్యం చేరేవరకు బ్రేక్‌డౌన్‌లు తలెత్తవు. స్త్రీశక్తి అమలుపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి తగ్గట్టు పథకాన్ని మెరుగుపరుస్తాం.
బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నాం. పీఎం-ఈ బస్ సేవా పథకం కింద 11 ప్రధాన నగరాల్లో త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు తెస్తున్నాం. పార్సిల్ సర్వీస్ ద్వారా అధిక ఆదాయం తెస్తున్నాం. డోర్ డెలివరీ, డోర్ పికప్ సర్వీసులు పెంచుతాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఒత్తిడి ఉన్నా... అతిథుల్లా చూడండి

'మహిళా భద్రత దృష్ట్యా ప్రతీ బస్సులో జీపీఎస్ అమర్చాం. బస్సు ఏ రూట్లో ఎటు వెళ్తుంది అనేది రియల్ టైమ్ ట్రాక్ చేస్తాం. ఇకపై ఏ బస్సు కొన్నా ఎలక్ట్రికల్ బస్సులే, ఏసీ బస్సులే కొంటాం. ఆర్టీసీకి ఆదాయ మార్గాలు కూడా అన్వేషిస్తున్నాం. అలాగే ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుని వారికి న్యాయం చేస్తాం. ఈ సందర్భంగా ఆర్టీసీలో పని చేస్తున్న డ్రైవర్లను, కండక్టర్లను ఉద్యోగులను, అధికారులను నేను ఒకటే కోరుతున్నాను. కొత్త పథకాల అమలు సమయంలో ఉద్యోగులపైనా కొంత ఒత్తిడి ఉంటుంది. ఎంత పని ఒత్తిడి ఉన్నా మహిళలను అతిథుల్లా 3వ పేజీ తరవాయి..

# మహిళలకు అన్నగా ఇచ్చిన వరం 'స్త్రీ శక్తి'

2వ పేజీ తరువాయి..

చూడాలి' అని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

### ఇక్కడున్నది 1995 నాటి సీబీఎన్

'నేను ఏ పని తలపెట్టినా యజ్ఞంలా చేస్తున్నాను. కానీ కొందరు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడితే రాజకీయ లబ్ధి కోసం విషం చిమ్ముతున్నారు. అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం మీ అందరి ప్రభుత్వం. మీకు అండగా ఉండే ప్రభుత్వం. ఇటీవల పులివెందులలో జడ్పీటీసీ ఎన్నిక జరిగింది. 30 ఏళ్ల తర్వాత ఓటేశాను, అందరికీ దండాలు అని బ్యాలెట్‌లో ఓ వ్యక్తి రాశాడు. అంటే వారికి 30 ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకోలేదు. మా వివేకా సార్‌కు న్యాయం చేయండని మరో వ్యక్తి కోరుతూ బ్యాలెట్‌లో స్లిప్ రాసి వేశారు. కొందరు కరుడు కట్టిన నేరస్థులు రాజకీయ ముసుగులో వచ్చి సమాజాన్ని అతలాకుతలం చేయాలనుకుంటున్నారు. వాటి ఆటలు సాగనివ్వను. ఇక్కడున్నది 2025 సీఎం కాదు... 1995 నాటి సీఎం' చంద్రబాబు హెచ్చరించారు.

### మహిళాభ్యున్నతికి తొలి ప్రాధాన్యత

ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. ఆడబిడ్డలు చదువుకోవాలని తిరుపతిలో మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నేను రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, కళాశాలల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాను. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం డ్వాక్రా తెచ్చాను. ఆర్టీసీ కండక్టర్లుగా మహిళలను పెట్టాం. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా మహిళలను పెడతాం. నేనెప్పుడూ మహిళా సాధికారతను కోరుకుంటాను. 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తున్నాం. ఎంఎస్ఎంఈలతో మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తున్నాం. రాబోయే రోజుల్లో డ్వాక్రా, మెప్మా సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తాం. ఎన్డీఏ అధికారంలోకి రాగానే ఈగల్ వ్యవస్థ తెచ్చి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేశాం. ఇంట్లో మహిళలను అవమానిస్తే ఎంత బాధగా ఉంటుందో నాకూ, మిత్రుడు పవన్ కల్యాణ్‌కు తెలుసు. మహిళలను ఎవరైనా అవమానకరంగా మాట్లాడితే వదిలిపెట్టం' అని హెచ్చరించారు.



### ఈ నెలాఖరుకు డీఎస్సీ పోస్టులు భర్తీ

'64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33,000 కోట్లు ఖర్చు పెడుతున్నాం. గత పాలకులకు రూ.2,000 పింఛను రూ.3000 చేయడానికి ఐదేళ్లు పట్టింది. తల్లికి వందనం పథకంతో రూ.10 వేల కోట్లతో ఒక్కో విద్యార్థికి రూ.15,000 చొప్పున 67 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చాం. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతీ రైతుకు మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. కట్టెల పొయ్యి దగ్గర నా తల్లి పడిన కష్టం మరే ఆడబిడ్డ పడకూడదని దీపం పథకం తెచ్చాను. దీపం 2 పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఈ ఆగస్టు నెలాఖరుకు 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు ప్రజలను వేధించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపు నింపాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.










# మాటలు కాదు.. మార్పు సాధించాం!

## సూపర్ సిక్స్‌తో ప్రజల జీవితం సూపర్ సెట్: స్వాతంత్ర్య దినోత్సవాన సీఎం చంద్రబాబు స్పష్టం

- ఐదు సంతకాల అమలుపై స్పష్టత.. సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం
- విధ్వంస పాలనకు ముగింపు.. వికాస మార్గంలో నూతన ఆదాయం
- బనకచర్లపై రాష్ట్ర హక్కులకు స్పష్టమైన పదజాలం: పైపల్లె మాటలకు ధీటుగా ప్రత్యుత్తరం
- రాజకీయ ముసుగులో నేరాలు.. వైసీపీ పాలనపై బలమైన విమర్శలు
- భారత్ ది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అన్న సీఎం చంద్రబాబు
- సెమీకండక్టర్ యూనిట్, కేంద్ర సహకారంపై ధన్యవాదాలు.. అభివృద్ధికి ఫెడరల్ బలం
- శాంతి భద్రతలపై తూర్పు జిల్లాల వరకు స్పష్టమైన చర్యలు
- ప్రతి శాఖపై ప్రగతి శకటాలు.. ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా వేదికపై ప్రదర్శన





**అమరావతి, ఆగస్టు 15(ఎల్లో సింగం):**

రాష్ట్రంలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేశారు. సూపర్ సిక్స్ హామీలు మొదలుకుని.. వివిధ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి తన పంద్రాగస్టు ప్రసంగంలో ఏకరువు పెట్టారు. సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేదిక నుంచి చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అమలు చేసిన సామాజిక భద్రత ఫించన్లు మొదలుకుని శుక్రవారం ప్రారంభించిన స్త్రీ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వరకు ప్రతి అంశాన్ని ఆసాంతం వివరించారు. ఫించన్లు, తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో పాటు.. తాను చేసిన తొలి సంతకాల అమలును ముఖ్యమంత్రి వివరించారు. అలాగే ఏపీ బ్రాండ్ గురించి.. పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు అందించిన సేవలను.. ఆయా రంగాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

### వైసీపీ తీరుపై చంద్రబాబు చురకలు

శాంతి భద్రతలపై ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించిన సందర్భంగా పరోక్షంగా వైసీపీకి చంద్రబాబు చురకలంటించారు. కొందరు రాజకీయ ముసుగులో నేరాలు చేస్తూ.. ప్రోత్సహిస్తున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను వివిధ సందర్భాల్లో చంద్రబాబు ప్రస్తావించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు ప్రతి శాఖలో వెలుగు చూస్తున్నాయని గత పాలకుల తీరును తప్పుపట్టారు. గత ప్రభుత్వం నిలిపేసిన పథకాలను తాము పునరుద్ధరించామనే విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఆడిన డ్రామాలను గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుంతలతో వదిలేసిన రోడ్ల తీరును ముఖ్యమంత్రి వివరించారు. కొత్త జిల్లాలను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిందని.. ఇప్పుడు వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చెప్పారు. మద్యం, ఇసుక వంటి వాటిల్లో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తావించిన చంద్రబాబు. ఇక ఎస్సీలకు, మైక్రో, డ్రిప్ సబ్సీడీలను గత ప్రభుత్వం నిలిపేసిందని గుర్తు చేయడంతోపాటు.. గతంలో జరిగిన రెవెన్యూ అక్రమాలను సరి చేసి.. పేదల భూములకు రక్షణ కల్పించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### బనకచర్లకు కట్టుబడే ఉన్నాం

ఇక ఇరిగేషన్ రంగంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ.. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు గురించి కీలక ప్రస్తావన చేశారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను వినియోగించుకుంటే.. ఎగువ రాష్ట్రాలకు ఇబ్బంది ఉండదని చెప్పడం ద్వారా బనకచర్ల విషయంలో ప్రభుత్వ విధానాన్ని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద వచ్చినప్పుడు కిందకు వదిలేస్తున్న వాళ్లు.. అదే వరద నీటిని వాడుకుంటే అభ్యంతరం చెప్పడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల విషయంలో చేస్తున్న వాదనల నేపథ్యంలో ఏపీ వాదనను.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా మరోసారి స్పష్టం చేయడం ఆసక్తి పరిణామంగా నిలిచింది. హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులను రికార్డు స్థాయిలో పని చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూనే.. ఈ ఏడాది ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

### ప్రధానికి అండగా ఉందాం

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చంద్రబాబు పంద్రాగస్టు ప్రసంగంలో వెల్లడించారు. తాజాగా కేంద్రం ప్రభుత్వం కేటాయించిన సెమీ కండక్టర్ల యూనిట్ గురించి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధుల కేటాయింపు వంటి అంశాలను చంద్రబాబు ప్రస్తావించారు. దీంతోపాటు ఇటీవల అమెరికా భారతదేశంపై విధించిన సుంకాల నేపథ్యంలో మన దేశ ఎకానమీ గురించి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. తద్వారా రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు ప్రధానికి అండగా ఉంటామని చంద్రబాబు సంకేతామిచ్చారు. అలాగే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన త్రివిధ దళాలకు సీఎం స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై నుంచి సెల్యూట్ చేశారు. వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.







# స్త్రీ శక్తి... సమాజ శక్తి!

- స్త్రీ శక్తితో మార్పు మొదలవుతుంది!
- మద్యం తాగిన వాడు కాదు... మహిళల భవిష్యత్ కాపాడినవాడే నాయకుడు!
- ఇంట్లో మహిళలను గౌరవించని వారు... మహిళా సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదు
- చట్టాలు కాదు... చైతన్యం ద్వారా మహిళల భద్రత!
- నైతిక విలువల బోధనపై లోకేష్ దృఢ అభిప్రాయం
- మహిళలను అవమానించే సినిమాలకు బ్రేక్ వేయాలి
- వివేకం కలిగిన మహిళలు.. అభివృద్ధికి మూలస్తంభాలు!
- అమ్మ-చెల్లి గురించి మాట్లాడే ముందు... గౌరవించడం నేర్చుకోండి
- అవకాశాలు ఇస్తే మహిళలు అద్భుతాలు చేస్తారు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో మహిళలకు అభివృద్ధి బాటలో తొలి అడుగు
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్









**విజయవాడ, ఆగష్టు 15(ఎల్లో సింగం):** మహిళా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ పెద్దపీట వేస్తారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా ఫ్రీ బస్సు ప్రయాణం ప్రవేశపెట్టారు. ఈ పథకం మహిళలకు మరింత శక్తిని ఇస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం వల్ల విద్యార్థినులు, ఉద్యోగాలు చేసుకునే మహిళల పై భారం తగ్గుతుందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు రూ.1500 భారం తగ్గుతుంది. 2019లో అధికారంలోకి వచ్చిన ఒక రాక్షసుడు మద్యనిషేధం చేస్తానని చెప్పి, విషం కంటే ప్రమాదకర మద్యం అమ్మి మహిళల తాళిబొట్లు తెంచాడు. యువగళం పాదయాత్రలో మీ కష్టాలు చూశాకే సూపర్ -6 పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరాను. గతంలో ఒక తల్లికి ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరిని స్కూల్‌కి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వం విధానం. ఇప్పుడు చంద్రబాబు ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మందికి 10 వేల కోట్లు ఇచ్చారు. దీపం పథకం ద్వారా 2 కోట్ల సిలెండర్లు ఉచితంగా ఇచ్చారు. సొంత చెల్లెలు రాఖీ కట్టని అన్నలు మహిళా సంక్షేమం గురించి మాట్లాడతారు. సొంత తల్లి, చెల్లి నమ్మని వారు మాపై విమర్శలు చేస్తారు. వారికి నా సమాధానం ఒక్కటే, ముందు ఇంట్లో ఉన్న మహిళల్ని గౌరవించడం నేర్చుకోండి. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ప్రభుత్వం మారడం వలన 19 నుండి 24 వరకూ రాష్ట్రం ఎంత నష్టపోయిందో మీరు చూసారు. ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనన్న నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు పడింది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి అంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం.

**టిడిపి ఆవిర్భావంతో మహిళలకు పెద్దపీట**

భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళ. ఏ రంగం తీసుకున్నా మహిళలే నంబర్ 1. ఆవకాయ్ పట్టాలన్నా మీరే... అంతరిక్షంలోకి వెళ్ళాలి అన్నా మీరే. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండే మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చింది. విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. మహిళల కోసం తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది చంద్రబాబు నాయుడు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు ఇచ్చింది, మహిళా కండక్టర్లను నియమించింది, దీపం పథకం అమలు చేసింది చంద్రబాబు. ప్రతిభా భారతిని తొలి మహిళా స్పీకర్ చేసింది చంద్రబాబు. స్త్రీ శక్తికి ఎదురులేదు. నేను మంత్రి అయిన తరువాత షైనింగ్ స్టార్స్ అని కార్యక్రమం నిర్వహించాను. టెన్త్, ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన వారిని సన్మానించాను. ర్యాంకులు వచ్చిన వారంతా అమ్మాయిలే, వారిని చూసి ఆశ్చర్యపోయాను. 80 శాతం ర్యాంకులు అమ్మాయిలకే వచ్చాయి. అబ్బాయిలు ఎక్కడ ఉన్నారు అని వెదుక్కునే పరిస్థితి వచ్చింది.

**అవకాశాలు కల్పిస్తే అద్భుతంగా రాణింపు**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను మంగళగిరి లో స్త్రీ శక్తి అని ఒక కార్యక్రమం ప్రారంభించాను. మహిళలకు కుట్టు మెషిన్, బ్యూటిషన్ ట్రైనింగ్ ఇచ్చాం. 3623 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మెషీన్లు అందించాం. ట్రైనింగ్ ఇచ్చి వదిలేయలేదు, వారికి మార్కెట్ లింకేజ్ కూడా ఏర్పాటు చేసాం. జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ ఇలా అనేక ఐటమ్స్ తయారు చేసి సొంత కాళ్ళ పై నిలబడ్డారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారు. దానికి ఉదాహరణ మా ఇల్లే. కుటుంబం ఆర్థిక అవసరాల కోసం రాజకీయాల పై ఆధారపడకూడదు అని 1992లో చంద్రబాబు హెరిటేజ్ ప్రారంభించారు. రెండేళ్ల తర్వాత బాబు ఫైనాన్స్, రెవిన్యూ మంత్రి అయ్యారు. అమ్మ కంపెనీ చూసుకోవాల్సి వచ్చింది. ఆయన రాజకీయాల్లో బిజీ అయిన తరువాత మా అమ్మ భువనేశ్వరికి వ్యాపార బాధ్యతలు అప్పగించారు. మొదట్లో మా అమ్మ ఆఫీస్ కు వెళ్ళడానికి భయపడేవారు. కొన్ని సార్లు ఆఫీస్ వరకూ వెళ్లి బయటే కార్లో కూర్చున్న రోజులు కూడా ఉన్నాయి. కట్ చేస్తే ఆమె హెరిటేజ్ కంపెనీని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లారు. ఈరోజు 5వేల కోట్ల విలువైన కంపెనీ నడిపిస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తోంది. పవనన్న 50లక్షల విరాళం ఇచ్చారు. నా భార్య బ్రాహ్మణి స్టాన్ ఫర్డ్ లో చదివింది. నా క్రెడిట్ కార్డు బిల్లు కూడా ఈరోజు ఆమె కడుతుంది. ఇల్లు మొత్తం చూసుకుంటుంది. బసవతారకం డైరక్టర్‌గా నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తుంది.

**మహిళలను అగౌరవంగా మాట్లాడొద్దు**

స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభం సంధర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని మాట్లాడాలి అనుకుంటున్నాను. కొంత మంది మహిళల్ని కించపరుస్తూ మాట్లాడతారు. శాసనసభ సాక్షిగా మా తల్లిని అవమానిస్తే మా తల్లి కోలుకోవడానికి 3నెలలు పట్టింది. చేతికి గాజులు వేసుకున్నావా? అమ్మాయిలా ఏడవకు? అంటూ కొన్ని పదాలు మాట్లాడతారు. అలాంటివి వాడితే నాకు బాధ కలుగుతుంది. అటువంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టాలి. అవన్నీ ఆగాలి. మార్పు ముందు మన ఇంటి నుండి మొదలు అవ్వాలి. అలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే ఇంకోసారి మాట్లాడొద్దని గట్టిగా చెప్పండి. మళ్లీ మాట్లాడితే అన్న లోకేష్ తోలుతీస్తాడని చెప్పండి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఒక కోరిక కోరుతున్నాను. సినిమాల్లోనూ, వెబ్ సిరీస్ ల్లోనూ మహిళల్ని అవమానపరిచే డైలాగ్స్ బ్యాన్ చెయ్యమని కోరుకుతున్నాను. ఒక వేళ అలాంటి డైలాగ్స్ ఉంటే తీసేసే వరకూ రిలీజ్ ఆపమని, ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. మహిళల భద్రత గురించి అందరూ మాట్లాడతారు. చట్టాలతోనే భద్రత రాదు. ప్రవర్తనలో మార్పు రావాలి. విద్యార్థి దశ నుండి మహిళల్ని గౌరవించడం నేర్పాలి. మార్పు మన ఇంటినుంచే మహిళలను గౌరవించాలి. అందుకే చాగంటి కోటేశ్వరరావు గారు రూపొందించిన నైతిక విలువల పుస్తకాలు పిల్లలకు ఇస్తున్నాం. పాఠ్యపుస్తకాల్లో ఇంటిపనుల ఫోటోలు చెరో సగం ఉండేలా చేశాం. మొన్న జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పిల్లలతో తల్లికి వందనం చేయించామని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండి ద్వారకా తిరుమలరావు, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దే రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి విరామం.. అభివృద్ధికి ప్రారంభం!







- అహింసే అసలైన ఆయుధం
- మనది గుడ్ ఎకానమీ.. మోదీ పవర్ మిస్సైల్
- స్వాతంత్రోద్యమంలో గుంటూరు జిల్లా చెరగని ముద్ర
- చీకటి పాలన తర్వాత వెలుగు వైపు తొలి అడుగు
- విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- సూపర్ సిక్స్ - సూపర్ హిట్
- జాతీయ గర్వానికి ఆంధ్ర గుణపాఠం
- ఏడాదిలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- స్వాతంత్రోద్యమ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

**అమరావతి, ఆగష్టు 15(ఎల్లో సింగం):**

ఈరోజు మహాత్మా గాంధీ చెప్పిన ఒక్క గొప్ప విషయం నాకు గుర్తుకు వస్తోంది. ప్రపంచంలో ఏ మార్పు రావాలని కోరుకుంటున్నావో ఆ మార్పు నీ నుండే మొదలవ్వాలని గాంధీజీ చెప్పారు, ఆ మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలుకావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. దేశమంతా కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. జెండా పండుగ నాకు ఒక ఎమోషన్. ఇండిపెండెన్స్ డే అనగానే నాకు నా స్కూల్ డేస్ గుర్తొస్తాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అంటే ఒక హడావిడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి స్కూల్ ను డెకరేట్ చేసే వాళ్ళం. స్కూల్ లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి తెలుసుకునే వాళ్ళం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బమ్స్ వచ్చేవి. ఆ మూమెంట్ ఈ రోజు మళ్ళీ నాకు గుర్తొచ్చింది. ప్రపంచంలో ఒకే ఒక్క పవర్ ఫుల్ వెపన్ ఉంది. ఇతర ఏ వెపన్స్ చెయ్యలేని పని ఆ వెపన్ చేస్తుంది. ఆ వెపన్ పేరే అహింస. ఆ వెపన్ మనకు ఇచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ తాత. అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో స్వాత్రంత్ర్యం సాధించారు.

## తెలుగునేలది ప్రత్యేక చరిత్ర

స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో తెలుగు నేల కు ప్రత్యేక చరిత్ర ఉంది. బ్రిటిష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. “మాకొద్దీ తెల్లదొరతనం” అని నినదించారు గరిమెళ్ల సత్యనారాయణ. అమరజీవి పొట్టి శ్రీరాములు లాంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర్యం సమరయోధులు మన తెలుగు నేలపైనే పుట్టారు. మన సమరయోధుల ఘనకీర్తి దేశానికి తెలిసేలా చేద్దాం. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేద్దాం. గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగం చేసారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నాం.

## స్వాతంత్రోద్యమంలో చెరగని ముద్ర

స్వతంత్ర పోరాటంలో గుంటూరు నేలది చెరగని ముద్ర. మన జిల్లాకు చెందిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కన్నెగంటి హనుమంతు, పర్వతనేని వీరయ్య చౌదరి, తమనంపల్లి అమృతరావు వంటి ఎంతోమంది దేశభక్తులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. వారందరి సేవలను మనం గుర్తు చేసుకోవాలి. కులం, మతం, ప్రాంతం కంటే దేశం గొప్పది. అందరిలోనూ దేశ భక్తి ఉండాలి. దేశం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటి అవ్వాలి. ఈ సందర్భంగా పెహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుకోవాలి. పాకిస్థాన్ ఉగ్రవాదులు పెహల్గామ్‌లో దాడులు చేసి 26 మంది అమాయకుల్ని చంపేసారు. గత ప్రభుత్వాల మాదిరి మనం కన్నీరు పెట్టుకొని ఇతర దేశాల సహాయం కోసం వెళ్ళలేదు. మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కి సరైన శిక్ష వేసారు. ఆపరేషన్ సిందూర్‌తో మన పవర్ ఏంటో ప్రపంచానికి తెలియజేసారు. ఆపరేషన్ సిందూర్ జరిగేప్పుడు కొంతమంది సైనికులను కూడా మనం కోల్పోయాం. అందులో మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ ను కూడా కోల్పోయాం. మురళీ నాయక్ తల్లితండ్రిని నేను కలిసాను. వారికి ఒక్కడే కొడుకు. మురళి నాయక్ సైన్యం లోకి వెళ్లడం వారికి ఇష్టం లేదు. మురళి నాయక్ ను ఆర్మీకి వెళ్లొద్దు, నీకు ఏమైనా అయితే మేము తట్టుకోలేం అన్నారు. అప్పుడు మురళి నాయక్ ఒక్కటే చెప్పాడు. నేను యుద్ధంలో చనిపోతే దేశం మొత్తం మీ కోసం నిలబడుతుంది అని. మురళి నాయక్ లాంటి సైనికులు బోర్డర్ లో పోరాడుతున్నారు కాబట్టే మనం ఇక్కడ స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం.

## 5ఏళ్ల అరాచకపాలనలో 30ఏళ్లు వెనక్కి

2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్ల లో 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్స్ లేకుండా పోయింది. 2024లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్లలో ఎన్డీయేను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం చీకటి నుండి వెలుగు వైపు తొలి అడుగు వేసింది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనన్న కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు వేసారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కరించుకున్నాం. అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చింది. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది. విశాఖ ఉక్కును ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కాపాడుకోగలిగాం. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. రాయలసీమ ఇండస్ట్రియల్ కారిడార్‌కి సహకారం అందించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మన నినాదం. అందుకు అనుగుణంగానే రాష్ట్రం నలుమూలల వివిధ రకాల పరిశ్రమలు రప్పిస్తున్నాం. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం, అందులో భాగంగా ఆర్సెలర్ మిట్టల్, ఎఎన్ఎస్ఆర్, సత్వ వంటి బడా కంపెనీలను రాష్ట్రానికి రప్పించాం.

## సూపర్ సిక్స్... సూపర్ హిట్

పేదలను పేదరికం నుండి బయటకు తీసుకురావడమే నిజమైన స్వాతంత్ర్యం అని నేను బలంగా నమ్ముతాను. అందులో భాగంగా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయి. పెన్షన్ 4 వేలు చేసాం, దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరిని బడికి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వ విధానం. కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మంది పిల్లలకు 10,091 కోట్లు అందించారు. అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి 7 వేల సాయం మొదటి విడత కింద అందించాం. దీపం పథకం కింద 2 కోట్ల సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందించాం. ఈ రోజు నుండి స్త్రీ శక్తి కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. గత ప్రభుత్వ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. మీ ప్రజా ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నిర్వహించి టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసింది. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 9.35 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. ఆర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, బిపిసిఎల్, టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, ఎల్జీ ఎలెక్ట్రానిక్స్, రెన్యూ ఇలా అనేక పెద్ద సంస్థలు ఏపీకి వచ్చాయి.

## విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

విద్యా వ్యవస్థలో ఏడాదిగా సమూల మార్పులు తెచ్చాం. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థ ఉండాలి అనేది నేను బలంగా నమ్ముతాను. గత ప్రభుత్వ రంగుల, పేర్ల పిచ్చి మీరు చూసారు. కోడి గుడ్డు దగ్గర నుండి పిల్లలు వేసుకునే యూనిఫామ్ వరకూ పార్టీ రంగులు ఉండేవి. నేను విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత అనేక సంస్కరణలు తీసుకొచ్చాను. కేజీ నుండి పిజి వరకూ కరికులం మార్చాము. సెమిస్టర్ వైస్ బుక్స్ తీసుకొచ్చి పిల్లలకు బరువు తగ్గించాం. పుస్తకాల్లో నా ఫోటోలు లేవు, ముఖ్యమంత్రి గారి ఫోటోలు లేవు. గతంలో 1200 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఉంటే ఇప్పుడు 9600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసాం. మెగా పిటిఎం నిర్వహిస్తున్నాం. విద్యకు సంబంధించిన కార్యక్రమాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు స్కూల్స్ లో నిర్వహించడానికి లేదని ఆర్డర్ ఇచ్చాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్ కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు పెట్టాం. పిల్లలకు నైతిక విలువలు నేర్పిస్తున్నాం. చాగంటి కోటేశ్వరరావు గారు రూపొందించిన నైతిక విలువల పుస్తకాలు విద్యార్థులకు ఇస్తున్నాం. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఆపేసారు. నేను తిరిగి ప్రారంభించాను. యూనివర్సిటీలను ప్రక్షాళన చేస్తున్నాం. మంచి వ్యక్తులను వీసీలుగా నియమిస్తున్నాం. పాఠ్యపుస్తకాల్లో లింగసమానత్వం ఉండేలా ఇంటి పనుల ఫోటోలు చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నాం. మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నాం.

## యంత్రాంగానికి కృతజ్ఞతలు

గత ఏడాది కాలంలో గుంటూరు జిల్లాలో జరిగిన అభివృద్ధిని మీకు నివేదిక రూపంలో అందించాం. గుంటూరు జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, నా తోటి మంత్రులు, ప్రజాప్రతినిధులకు అధికారులకు, జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరయోధుల కుటుంబాలకు నా హృదయపూర్వక నమస్కారాలు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, సత్వర న్యాయ సేవలు అందిస్తున్న జిల్లా న్యాయమూర్తి, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలకు, బ్యాంకర్లకు, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రజలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, డిఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నజీరుద్దీన్, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





















79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో గౌరవవంతంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సముదాయానికి ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే నా ధ్యేయం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల కోసం పనిచేస్తాం' అని సీఎం పేర్కొన్నారు.















# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ అమలు
- జిల్లా సమగ్రాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా కృషి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- యువజన, స్త్రీ శక్తికి ప్రత్యేక ప్రాధాన్యం
- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రధాన లక్ష్యం
- పంద్రాగస్టు సందేశం వినిపించిన మంత్రి వర్యులు
- ఆఫ్ షోర్ ప్రాజెక్టు పనులను వేగవంతం
- రూ.ఆరు కోట్లతో పాత్రునివలసలో ఎంఎస్ఎంయూ పార్కు శంకుస్థాపన
- మెగా డీఎస్సీ ద్వారా 543 పోస్టుల భర్తీకి చర్యలు
- ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు ప్రశంస పత్రాల అందజేత
- డీఆర్డీఏ ద్వారా సబ్సిడీ పై లబ్ధిదారులకు ఉపకరణాల పంపిణీ
- శ్రీకాకుళం జిల్లా ఏర్పాటై నేటితో 75 ఏళ్లు..వజ్రోత్సవాల వేళ జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు





శ్రీకాకుళం, ఆగస్ట్ 15 : ఎల్లో సింగం:
పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని.,ఈ దిశగా అనునిత్యం ప్రజానీకానికి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 79వ పంద్రాగస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి, పతాకావిష్కరణ చేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా సమగ్రాభివృద్ధిపై తన సందేశం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలో అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం, సమున్నత రీతిలో ప్రాధాన్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఆర్థికంగా సామాజికంగా అంతా రాణించాలి అన్న సదుద్దేశంతో, జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వీలుగా అన్ని వర్గాలకూ సముచిత స్థానం ఇస్తూ పాలన సాగిస్తున్నామని అన్నారు. 75 ఏళ్ల శ్రీకాకుళం జిల్లా ప్రస్థానం ఎంతో గొప్పదని కొనియాడారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఆ రోజు ఇచ్చిన ఎన్నికల హామీకి కట్టుబడి సామాజిక పింఛను (ఎన్టీఆర్ భరోసా)ను మూడు వేలు నుంచి నాలుగు వేలుకు పెంచామని, తదనుగుణంగా జిల్లాలో 3 లక్షల 12 వేల 550 మందికి లబ్ధిచేకూరుస్తున్నామని, ఇందుకు ప్రతి నెలా 132 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని అన్నారు. దీర్ఘ కాల వ్యాధిగ్రస్తులకు ఆ రోజు ఇచ్చిన పది వేల రూపాయల పింఛనును పదిహేను వేలు చేశామని తెలిపారు. ఇంకా గత ప్రభుత్వం స్పౌజ్ కోటాలో ఇచ్చే పింఛనును నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే 5 వేల 636 మందికి స్పౌజ్ పింఛన్లు అందించింది. దీపం పథకం కింది జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల 92 వేల 825 మంది లబ్ధిదారులుండగా, ఇందుకు 36.41కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం. స్త్రీ శక్తి అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పంద్రాగస్టు కానుకగా మహిళలంతా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నాం."
"ఈ సౌకర్యం గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. అలానే ఉపాధి హామీ పథకం గ్రామీణ రహదారులకు మోక్షం కల్పిస్తూ .. గత ఆర్థిక సంవత్సరంలో రూ.942.64 కోట్లు మంజూరు చేశాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.320.82 కోట్లు మంజూరయ్యాయి. అలానే నాబార్డు నిధులు రూ.26.95 కోట్లు మంజూరు చేశాం. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి రూ.15.55 కోట్లు మంజూరుచేశాం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 2026 కోట్ల పంట రుణాలు మంజూరు చేశాం. వ్యవసాయదారులకు అండగా ఉంటూ పెట్టబడి సాయం కింద ఈ ఏడాది అన్నదాత సుఖీభవ (తొలి విడతగా) 186 కోట్ల రూపాయలు ( కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి) అందించాం. అలానే రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశాం."
"పశు సంరక్షణలో భాగంగా పశువుల బీమా కింద సంకర జాతి ఆవులకు 30వేల రూపాయలు, గొర్రెలు, మేకలకు 6 వేల రూపాయల చొప్పున 351 మందికి బీమా పరిహారం అందించాం. ఉద్యాన వన శాఖకు సంబంధించి రెండు వేల ఐదు వందల హెక్టార్లకు 20.40 కోట్ల రూపాయల రాయితీతో బిందు, తుంపర్ల సేద్యానికి సంబంధించి పరికరాలు అందించాం. మత్స్యకార భరోసా కింద జిల్లాలో 15,548 మంది మత్స్యకారులకు ఇరవై వేల రూపాయల చొప్పున 31 కోట్ల రూపాయలు చెల్లించాం. అలానే చేనేత రంగ సంక్షేమానికి కట్టుబడి సంబంధిత కార్మికలకు నెలకు నాలుగు వేల రూపాయల పింఛనను అందిస్తున్నాం. ఈ సౌకర్యాన్ని 214 మందికి అందిస్తున్నాం. ఇందుకు రెండు కోట్ల 35 లక్షల రూపాయలు వెచ్చింపు. అలానే పవర్ లూమ్ మగ్గం వాడే నేతన్నలకు రెండు వందల యూనిట్లు ఉచితంగా విద్యుత్ ను అందిస్తూ.. సంబంధిత కుటుంబాలకు వందల యూనిట్లు ఉచితంగా విద్యుత్ ను అందిస్తూ.. సంబంధిత కుటుంబాలకు చేయూత ఇచ్చే విధంగా ప్రభుత్వం తరపున నేతన్నల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేవిధంగా కృషి చేస్తున్నాం. గత ఖరీఫ్ కు సంబంధించి 635 రైతు సేవా కేంద్రాల ద్వారా లక్షా 13 వేల 861 మంది రైతుల నుంచి ఐదు లక్షల 29 వేల 964 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. తద్వారా 1218 కోట్ల రూపాయలను రైతులకు జమ చేశాం."
"అలానే వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందుకునేవిధంగా డీఆర్డీఏ నేతృత్వంలో డ్రోన్ నిర్వహణపై శిక్షణ అందించాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1650 స్వయంశక్తి సంఘాలకు 91.06 కోట్ల రూపాయల మేరకు లబ్ధి చేకూర్చాం. ఉపాధి చట్టం ద్వారా 4.41 లక్షల మంది వేతనదారులకు లబ్ధి చేకూర్చి తద్వారా రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసి అధికారులకు అభినందనలు. అలానే ఒన్ ప్రొడక్ట్ - ఒన్ డిస్ట్రిక్ట్ లో భాగంగా పలాస జీడిపప్పుకు కేంద్ర నుంచి గుర్తింపు దక్కడం ఆనందంగా ఉంది." అని పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు, కార్యక్రమంలో శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగదనుల కృషి మరువలేనిది

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం మన్యం జిల్లాఎల్లో సింగం:
దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చేందుకు ఎంతోమంది త్యాగదునులు చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన వస్తువులు, వాటి తయారీ, స్వయం ఉపాధి పొందుతున్న తీరు, ఉపాధి కల్పన శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్న తీరు తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ సేవలు ఉద్యోగులకు మంత్రి సంధ్యారాణి తో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పురస్కారాలు ప్రధానం చేశారు. స్త్రీ నిధి కింద 98 .61 కోట్ల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది త్యాగదునులు కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. భారతదేశ ప్రజలు స్వేచ్ఛ వాయు కోసం కృషిచేసిన వారి ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, జెసి శోభిక, సబ్ కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలోఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం నియోజకవర్గం.(15) ఎల్లో సింగం
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బైక్ మెకానిక్ యూనియన్, ఇండస్ట్రియల్ ఏరియా యూనియన్, జి టి ఆర్ యూనియన్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్, పాత కూరగాయల మార్కెట్ నందు, దుర్గ స్వీట్స్, నెహ్రూ మార్కెట్ రోడ్డు, చప్టాదిగువ గాంధీ విగ్రహం దగ్గర 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి చిట్టిబాబు, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, పుల్లగిరి నాగేంద్ర, లకావత్ వెంకటేశ్వర్లు, బండారు నాగేశ్వరరావు, ఎండి జిందా,గాడి. విజయ్, చాట్ల రవి, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, బుడగం శ్రీనివాస్, సరెళ నరేష్, కోటేష్, జాస్తి గంగా భారతి, పునుగుపాటి సీత, మానే కమల, మైదిల్ బి, రసూల్ బి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

# రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పార్వతీపురం మన్యం జిల్లా,ఎల్లో సింగం: పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందన తదితర అధికారిక ప్రక్రియల నడుమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పార్వతీపురం జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా యంత్రాంగం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు మంత్రివర్యులు పరేడ్ మైదానాన్ని సందర్శించి, పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా... పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.

**అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం**

కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభా వేదిక నుంచి రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోజనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రగతి నివేదికలో విపులంగా వివరించారు. ఒకసామాన్య గిరిజన కుటుంబంలో పుట్టి, వారి కష్టాలు చూసి చలించిపోయిన తనకు గిరిజన శాఖ ద్వారా ఆ కష్టాలు తీర్చగలిగే అవకాశం, అదృష్టం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మన ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం, మంచి ప్రభుత్వమని తెలియజేస్తూ తన సందేశాన్ని ముగించారు. ఈ వేడుకల్లో పార్వతీపురం



శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్. రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఐసీడిఎస్ పథక సంచాలకులుఎం.సుధారాణి,కె.రామచంద్ర రావు, డా. టి.కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూనా, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ కుమార్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి పి.సింహాచలం,ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని చూస్తున్నారు

- **ఇందుకు పులివెందుల ఎన్నికలే ప్రత్యక్ష నిదర్శనం**
- **79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
- **పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**



కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు అసలైన స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని చూస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో పలు చోట్ల జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఉదయం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి జాతీయ జెండా ఆవిష్కరించి..వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు. అక్కడ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. తోటి ప్రజాప్రతినిధులతో కలిసి శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే.. దాని వెనుక ఎంతో మంది ప్రాణ త్యాగం ఉందన్నారు. 79ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో మనం ప్రపంచంలోనే ఒక మహాశక్తిగా ఎదుగుతున్నామన్నారు. ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అంతటా సమానత్వం, స్వేచ్ఛ కనిపిస్తోందన్నారు. ఇందుకు నిదర్శనం పులివెందుల ఉప ఎన్నికలేనని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళావాయి వెంకటనారాయణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన ప్రభుత్వ విప్



నందిగామ ఎల్లో సింగం

నందిగామ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమం పనులు ఎంతవరకు వచ్చాయో ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు పునర్నిర్మాణం కోసం అవసరమైన షెడ్లను నిర్మించడం జరిగింది నిర్మించడం జరిగిన షెడ్లను ఎమ్మెల్యే కి దగ్గరుండి చూపించిన ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తదుపరి ఐపి.ఎహ్. ఎల్. ల్యాబ్ అందుబాటులోకి రావడం పై సంతోషం వ్యక్తం చేశారు ఆలాగే రోగులకు డాక్టర్లకు సిబ్బందికి ఇటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## నందిగామ ఏరియా హాస్పిటల్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథి గా ఏరియా హాస్పిటల్ చైర్మన్**



నందిగామ ఎల్లో సింగం

నందిగామ ఏరియా హాస్పిటల్ లో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ పలితంగా ఈ స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు హాస్పిటల్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డాక్టర్స్ సిబ్బంది ని అభినందించారు అభివృద్ధిలో పాలుపంచుకున్న 21 మంది కి అవార్డులు ప్రదానం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరిండెంట్ కె వి వి సత్యనారాయణ వెంకటేశ్వరరావు రమేష్ సింధూర మాధవీలత హెడ్ నర్సు సూర్యావతి పలు డిపార్ట్మెంట్ల సిబ్బంది పాల్గొని వేడుకను విజయవంతం చేయడం జరిగింది

# సూపర్ సిక్స్ హామీల్లో మరో హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం..

## ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్



రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం హామీల అమలులో చిత్తశుద్ధితో పని చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరో హామీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నెరవేర్చినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్రములో మహిళలు, ట్రాన్స్ జెండర్ లు, ఆధార్, ఓటర్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వం గుర్తించిన పత్రంతో ప్రయాణం చేయొచ్చు అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో%×ుణూ% పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ శుభం నోహ్వాల్, అలాగే ఆమె వెంట నియోజకవర్గ పార్టీ పరిశీలకూలు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బాబు రమేష్, మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, %ూవీజ% వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ నిరంజనిదేవి, బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, %ూ% పావని, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, జనసేన ప్రతినిధి కుంజం సిద్దు, ఆర్టీసీ ప్రతినిధులు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను భవితరాలకు అందిద్దాం

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి

:అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు గిరిజన సహకార సంస్థ పాడేరు డివిజన్ మేనేజర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ సాధారణమైన రోజు కాదని, అది మనకు స్వేచ్ఛను అందించిన శుభదినమని పేర్కొన్నారు.బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది కోట్లాది ప్రజల కలలు సాకారమైన రోజే స్వాతంత్ర్య దినమని అన్నారు ఈ స్వేచ్ఛకు మూలం నిరాహార దీక్షలు, ఇరుకైన జైళ్ల గదుల్లో బంధించబడి చేసిన పోరాటాలు, అనేకమంది చేసిన ప్రాణత్యాగాల ఫలితమని గుర్తుచేశారు.జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్,భగత్‌సింగ్, అల్లూరి సీతారామ రాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వంటి మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా నేటి యువత స్వాతంత్ర్య యోధ్యమ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి సూచించారు.ప్రజాస్వామ్యానికి ప్రాణ సదుపాయాలు కాదని, సమర్థవంతమైన పాలననే ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ప్రజా సమస్యా సభలో చర్చించబడాలని, ప్రతి కొత్త విధానం ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని, అదే మన లక్ష్యమని తెలిపారు.నేటి యువత స్వాతంత్ర్య పోరాట చరిత్రను అధ్యయనం చేసి, ఆనాటి త్యాగధనులను స్మరించుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, మాజీ



సర్పంచ్ కొర్ర వాసుదేవారావు,బి టీడీపీ నాయకులు మురళి తాంగుల మహేశ్వరరావు, అచ్చిబాబు, త్రినాథ్ డి ఎం జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్వో, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పార్వతీపురం మన్యం జిల్లా, ఎల్లో సింగం:

పార్వతీపురంలో ఎమ్మార్వో, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఉద్యోగులు విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఆవిర్భవించనిందని ఈ దశగా ప్రధాన నరేంద్ర మోడీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వెల్లడించారు శత్రు దేశాలు భయపడేలా మన శక్తి సామర్ధ్యాలు పెరిగాయని వెల్లడించారు రాష్ట్రంలో చంద్రబాబు సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత శక్తివంతమైనదిగ తీర్చిదిద్దుతున్నారని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీల అమలు చేసి రైతులు కార్మికులు ఉద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతూ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, కూటమి





నాయకులు పాల్గొన్నారు

## పెదపాలపర్రులో ఎన్.డి.ఏ.కూటమి ఆధ్వర్యంలో తిరంగార్యాలి విజయవంతం

ఏలూరు జిల్లా
ముదినేపల్లిఎల్లో సింగం
న్యూస్:




పెదపాలపర్రులో ఎన్.డి.ఏ. కూటమిఆధ్వర్యంలో తిరంగా ర్యాలివిజయవంతం ముదినే పల్లి మండల తెలుగుదేశం పార్టీ మండలా ధ్యక్షుడు చల్లగుళ్లశోభనాద్రి ఆదేశాల తో,గ్రామసర్పంచ్ గంటారా కష్ఆధ్వర్యంలో పెదపాల పర్రులో ఈదరశోభనాద్రి మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లోముఖ్య అతిధులుగా డీ.ఓ.ఈ.ఓ.గన్నమనేని వెంకటేశ్వరరావు,బొప్పన జ్వలిత (డాక్టర్) సొసైటీ బ్యాంకు డైరెక్టర్ పల్లపోతుప్రసాద్, చల్లగుళ్ల శేషగిరి, లు ఎన్.డి.ఏ.నాయకులు పాల్గొని పాఠశాల అధ్యాపాకులు, విద్యార్థిని,విద్యార్థులు తో కలసి జాతీయ జెండా ని ఎగురవేశి 2024-2025వ సంవత్సరం లొ 10వ తరగతి లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులుకి నగదు ప్రోత్సాహం నందించారు.అనంతరం 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్దిని,విద్యార్దులకు చదువులోనూ,ఆటలలోనూ,విద్యార్దిని,విద్యార్థులు ప్రతిరోజూ విధిగా హాజరైన వారికి మొదటి మూడు ర్యాంకులు గా విభజించి నగదును అందించారు అందరు క్రమశిక్షణతొనూ ఉన్నత చదువులు చదవాలని, చదువుతోనే సంఘములొ గౌరవంగానూ, ఉన్నతముగాను జీవించాలని, ప్రతి ఒక్కరూ మొదటి ర్యాంక్‌సాధించాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటు న్నామన్నారు అనంతరం ఆగష్టు 15 స్వాతంత్ర్య రావటానికి నేతలు చేసిన త్యాగాల గురించి తెలియచేశారు అనంతరం తిరంగా అభియాన్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ.లోని తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు ఏలూరు జిల్లా బి.జే.పి. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు అందరితో కలసి పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెం 79 వ స్వాతంత్ర దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 15 ఎల్లో సింగం ప్రతినిధి

కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్ లలో మరియు డిపార్ట్మెంట్స్ ల యందు, అలాగే ఆనందగని, రుద్రంపూర్, గౌతమ్ పూర్, రామవరం, కాలనీలలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది, సత్తుపల్లి జే.వి ఆర్,ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్.పి,లలో ఫిట్ కార్యదర్శిల ఆధ్వర్యం లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది, అనంతరం జిఎం ఆఫీస్ నందు జాతీయ జెండా ఆవిష్కరనలో పాల్గొని, అనంతరం జయశంకర్ గ్రౌండ్లో జరిగే, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ మరియు సెంట్రల్ కమిటీ నెంబర్స్, సకినాల సమ్మయ్య,, ఎం.కొమర య్య, పోశం శ్రీనివాస్, తీగల క్రాంతి కుమార్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,కె.నటరా జ్, సిహెచ్.సాగర్, డి. శంకర్ బాబు, ఈ. మోహన్ రెడ్డి, గాజి బాలాజీ, ఎం రామారావు, పి. నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ నాయకులు ఈశ్వర్,నరసింహారావు, వెంకట్రావు, ఎస్కే రియాజ్, టిఆర్ఎస్ రాజు, రాజయ్య, సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, చిన్ని, వెంకటేశ్వర్లు,భరత్ , అచ్చనాగరాజు,మల్లికార్జున్ ,చరణ్, కొలిపాక సత్యనారాయణ, అబ్బులు,



సుబ్బారెడ్డి, డాక్టర్ కరుణాకర్, కాంపల్లి శ్రీనివాస్ చందులా ల్, హరియా,జానీ పాష, కొమరయ్య, మోహ న్, శంకర్, రవీందర్, ఈశ్వర్ , హైదర్ , రాంసింగ్ ,రెడ్డి ,నర్సింహారావునాయకులు,కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు .నాయకులు, సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ సెక్రటరీలు, అన్ని కమిటీ నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు

## సూళ్ళూరుపేటలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడులు సూళ్ళూరుపేట పురపాలక సంఘ కార్యాలయము నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా వందే మాతరం గీతా ఆలాపన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమమునకు సూళ్ళూరుపేట శాసన సభ్యురాలు డా శ్రీమతి నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. సూళ్ళూరుపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ గౌరవ శ్రీ. దబ్బల శ్రీమంత్ రెడ్డి చే జాతీయ పతాక ఆవిష్కరణ పూర్తయిన తర్వాత సూళ్ళూరుపేట శాసన సభ్యురాలు డా శ్రీమతి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులును స్మరించుకున్నారు వారి యొక్క త్యాగాలు స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రజలు అందరూ భారత దేశాన్నీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. చివరగా జనగణమన గీత ఆలాపన చేయడం జరిగినది. అందరి సిబ్బంది కి మిఠాయిలు పంచి పెట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేట మున్సిపల్ కమిషనర్



కె. చిన్నయ్య, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల, టీడీపీ నాయకులు మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట ఎల్లో సంఘం ప్రతినిధి ఆగస్టు 15 :-**
శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని శృంగవరపుకోట ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాగణంలో స్థానిక శాసనసభ సభ్యురాలు కోళ్ల లలితకుమారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఇచ్చిన హామీని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి ప్రయాణించాలన్న కేవలం ఆధార్ కార్డు సహాయంతో ఆర్టీసీ





బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని దానికి ఎటువంటి రుసుము ఇవ్వనవసరం లేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మరో మారు కూటమి ప్రభుత్వమని మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మరో మారు నిరూపిత మైందని ఇది ప్రజల గమనించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

## రామవరం జామియా మస్జిద్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జామియా మస్జిద్ అధ్యక్షులు ఎం. అబ్దుల్ సత్తార్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు (15) ఎల్లో సింగం**
రామవరం జామియా మస్జిద్ ప్రాంగణంలో ఇంతే జామియా కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జామియా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సత్తార్ పాషా నేతృత్వం వహించగా, జామియా మస్జిద్ కార్యదర్శి ఎస్.కె. ఖమర్ పాషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మొహమ్మద్ ఎస్.కె. అఫ్జల్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ు స్వాతంత్ర్యానికి ముందు అనేక మంది వీరులు చేసిన త్యాగాల వలన ఈ రోజు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, కులమత భేదాలకు అతీతంగా అందరూ ఐకమత్యంగా మెలిగి, మతతత్వ శక్తుల నుండి దేశాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి కోసం కృషి చేసి, రాబోయే తరాలకు దారిదీపంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఇంతే జామియా కమిటీ సభ్యులు మునావర్, సోహెల్, హైదర్ అలీ, జామియా మస్జిద్ మౌలానా ఇస్మాయిల్,



రామవరం ముస్లిం పెద్దలు, ఎం. హఫీజుద్దీన్, ఎం. ఫయాజ్, పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ముస్తఫా, సయ్యద్ నజీర్, పనామా సలీం, ఖబర్స్తాన్ కమిటీ సభ్యులు షమ్మీయుద్దీన్, షఫీ, మహమ్మద్ రేహాన్, మౌజన్ ఖలిల్, ఎం. అక్బర్, సయ్యద్ హుస్సేన్, షేక్ అంకుష్, ఎం. జాఫర్, వెల్డర్ ఖసిం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బాక్సింగ్ కోచ్ మానస భద్రాద్రి జిల్లాకు గర్వకారణం

**- రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం**
**- జిల్లా నుండి ఇంకా చాలామంది క్రీడాకారులను తయారు చేయాలి జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు (15) ఎల్లో సింగం**
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రగతి మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. తరువాత రామవరంకు చెందిన ఎన్ఎస్, ఎన్ఐఎస్ మహిళా బాక్సింగ్ కోచ్ మట్టపర్తి మానసకు ప్రశంసా పత్రం అందజేశారు. అధికారులు మాట్లాడుతూ జిల్లా నుండి మరింతమంది క్రీడాకారులు వెలుగులోకి రావాలని, ఇలాంటి గౌరవాలు క్రీడాకారులకు ఉత్తేజాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ ఎ ఎస్, జిల్లా ఎస్పీ



రోహిత్ రాజ్ ఐ పి ఏస్, డివైఎస్ఓ పరందామ రెడ్డి, బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలలో పలువురికి అందని ఆహ్వానం

**- ఘనంగా నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతికి అందని ఆహ్వానం**
**- ఆహ్వానం ఇవ్వకుండా ఇతర రాజకీయ పార్టీలను పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం**
**- దళిత సంఘాల ఊసే ఎత్తని జిల్లా అధికారులు**

**(2025 ఆగస్టు 15 బాపట్ల ఏల్లో సింగం ప్రతినిధి)**
శుక్రవారం బాపట్ల మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులను, ఇతర రాజకీయ పార్టీ నాయకులను, దళిత సంఘాల నాయకులను ఆహ్వానించకుండా వేడుకలను నిర్వహించటం తీవ్రమైన పక్షపాత చర్యగా ఉందని .... 79వ స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నా....సమాజంలో




ఇంకా ఈ వివక్ష కొనసాగడం ఎంతో దారుణమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు డా పర్రె కోటయ్య తీవ్రమైన పక్షపాత చర్యగా ఉందని .... 79వ స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నా....సమాజంలో ఇంకా ఈ వివక్ష కొనసాగడం ఎంతో దారుణమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు డా పర్రె కోటయ్య ఖండించారు..

## స్వచ్ఛ సేవకులు ప్రాతూరి శాస్త్రికి ప్రశంసలు



**చల్లపల్లి:: ఎల్లో సింగం న్యూస్**
చల్లపల్లి : స్వచ్ఛ సేవకులు ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి మచిలీపట్నంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ చేతులమీదుగా ఉత్తమ సేవకునిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం చల్లపల్లి వచ్చిన శాస్త్రి స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమానికి స్ఫూర్తిని పొంది చల్లపల్లిలోనే స్థిరపడ్డారు. డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి నిత్యం స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా సేవలందిస్తూ తనకు ప్రతినెలా వచ్చే పింఛన్లో కొంత మొత్తాన్ని ట్రస్ట్ కార్యకలాపాలకు వితరణగా అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై అందరి ప్రేమాభిమానాలు పొందిన శాస్త్రికి స్వాతం త్ర్యదినోత్సవం పద్మావతి దంపతుల నేతృత్వంలో స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి నిత్యం స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా సేవలందిస్తూ తనకు ప్రతినెలా వచ్చే పింఛన్లో కొంత మొత్తాన్ని ట్రస్ట్ కార్యకలాపాలకు వితరణగా అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై అందరి ప్రేమాభిమానాలు పొందిన శాస్త్రికి స్వాతం త్ర్యదినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందించి సన్మానించటంపై అభినందనలు వెల్లువెత్తాయి.

## శ్రీ విజయ విఘ్నేశ్వర నవరాత్రుల మహోత్సవం 27వ సంవత్సరంలోకి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు (15 ) ఎల్లార్ సింగం**
రామవరం 7 నెంబర్ బజార్‌లో శ్రీ విజయ విఘ్నేశ్వర నవరాత్రుల మహోత్సవం 27వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు 7 నెంబర్ బజార్ యువజన సంఘం రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో పందిరి కర్ర పూజ నిర్వహించారు.ఆలయ కమిటీ తరపునశ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# దేవీపట్నం మండలం పలు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసిన కూటమి నాయకులు

**- సొసైటీ బిల్డింగ్ నందు మువ్వన్నెల జెండా ఎగరవేసిన సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు**

**-జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో జండా ఎగరవేసిన ఎస్ఎంసి చైర్మన్ సామిరెడ్డి రామకృష్ణ**

రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలంలో పలు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కూటమి నాయకులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం, సొసైటీ బిల్డింగ్ నందు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఎంపియుపి స్కూల్ నందు, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కూటమి నాయకులు మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ సాధారణమైన రోజు కాదని, అది మనకు స్వేచ్ఛను అందించిన శుభదినమని పేర్కొన్నారు.బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది కోట్లాది ప్రజల కలలు సాకారమైన రోజే స్వాతంత్ర్య దినమని అన్నారు ఈ స్వేచ్ఛకు మూలం నిరాహార దీక్షలు, ఇరుకైన జైళ్ల గదుల్లో బంధించబడి చేసిన పోరాటాలు, అనేకమంది చేసిన ప్రాణత్యాగాల ఫలితమని గుర్తుచేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్,భగత్‌సింగ్, అల్లూరి సీతారామ రాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వంటి మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా నేటి యువత స్వాతంత్ర్య యోధ్యమ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కూటమి నాయకులు సూచించారు. ప్రజాస్వామ్యానికి ప్రాణ సదుపాయాలు కాదని, సమర్ధవంతమైన పాలననే ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యానికి ప్రాణ సదుపాయాలు కాదని, సమర్ధవంతమైన పాలననే ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ప్రజా



సమస్యా సభలో చర్చించబడాలని, ప్రతి కొత్త విధానం ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని, అదే మన లక్ష్యమని తెలిపారు.నేటి యువత స్వాతంత్ర్య పోరాట చరిత్రను అధ్యయనం చేసి, ఆనాటి త్యాగధనులను స్మరించుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మరిశెట్ల వెంకటేశ్వరరావు, మాగాపు బాబురావు, ముంద్రు మధుసూదన్ రావు,గోళ్ల చంటిబాబు,కేశవరపు చంద్రకుమార్ (పండు) ,పల్లపాటి నాగేశ్వరావు,కారం పోశమ్మ,గంగరాజు,సామిరెడ్డి రామకృష్ణ, మల్లేష్,కొత్తపల్లి అన్నవరం,పాతాళ పండు, టైలర్ నాని, జనసేన పార్టీ ప్రెసిడెంట్ చారపు రాయుడు, బీజేపీ ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకుఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

## సంక్షోభం నుంచి సంక్షేమం వైపు సీఎం చంద్రబాబు కే సాధ్యం

విజయవాడ : ఎల్లో సింగం

రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తూ, స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకువచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. పండిట్ జవహర్ లాల్ నేహ్రూ బస్టాండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సభ అనంతరం ఎంపీ కేశినేని మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కావటంతో రాష్ట్రంలో మహిళలు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం మరోసారి రుజువైందన్నారు. ఆర్థిక సంక్షోభం లో వున్న రాష్ట్రాన్ని గాడిన పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ...ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నేరవేర్చటం సీఎం చంద్రబాబు కే సాధ్యం అన్నారు. సభకు విచ్చేసిన మహిళలు సీఎం చంద్రబాబు, డిప్యూటీ పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ ప్రసంగాలకు ఆనందంగా ఉత్సహంగా కేరింతలు కొట్టడం చూస్తుంటే ప్రభుత్వం పై ఎంత విశ్వసనీయత పెరిగిందో




అర్థమవుతుందన్నారు. నేటి నుంచి రాష్ట్రంలో ఎక్కినుండి ఎక్కడికైనా ఉచితంగా మహిళామణిలు ప్రయాణించవచ్చు.. ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకి రెండు నుంచి మూడు వేలు ఆదా అవుతుందన్నారు. మహిళలకు ఎంతో వెసులుబాటుగా వుంటుందన్నారు. గ్రామాల నుంచి పట్టణాలకు కూరగాయాలు ,పూలు బస్సుల్లో ఉచితంగా తీసుకెళ్లి అమ్ముకోవచ్చునని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్ధిక స్వావలంబన లభిస్తుందన్నారు. ఆటో డ్రైవర్లకు అతి త్వరలో సబ్ కమిటి ద్వారా సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించబోతుందన్నారు.

## బొబ్బిలి కోటలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ...




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

ప్రాణాలను సైతం అర్పించి సాధించిన స్వాతంత్రాన్ని స్మరించుకుంటూ జరుపుకునే స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు,పార్టీ శ్రేణుల మధ్య మువ్వన్నెల జెండాను ఆవిష్క రించారు.జాతీయ గీతాన్ని ఆలపించి, చిన్నారులు తమ దేశ భక్తిని చాటుకొ న్నారు.ఎమ్మెల్యే బేబినాయన విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు.అనం తరం మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు తెంటు జయప్రకాష్ 77వ జయంతి సందర్భం గా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కా ర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు




తిరుపతి ఆగస్టు 15/ఎల్లో సింగం

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో వ్యవస్థాపకులు తపసి మురళి రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో ఎందరో యోధులు పోరాటం, అమరవీరుల త్యాగ ఫలితం బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం. భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు స్వాతంత్ర దినోత్సవము అని అన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు మురళి రెడ్డి, గౌరవాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, జాయింట్ సెక్రటరీ రమేష్, కార్యవర్గ సభ్యులు రంగయ్య, పలమనేరు రవి ఎస్సీ ఎస్టీ కన్వీనర్ నాగరాజు తిరుచానూర్ గురు ప్రసాద్ ప్రెసిడెంట్ శేషాద్రి జనరల్ సెక్రటరీ పద్మాబ్ నాయుడు ఇతర కార్యవర్గ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జైహింద్. వందేమాతరం

## కొత్తవలసలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం కొత్తవలస గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా కొత్తవలస స్కూల్ ఆవరణలో సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీ య గీతాన్ని ఆలపించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నా రు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సే వలు,త్యాగాలు మరువలేనివని అన్నా రు.స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుల ను ఈ సందర్భంగా కొనియాడారు.అం తేకాకుండా స్వతంత్ర్య సమరయోధు లు దేశం కోసం చేసిన త్యాగాలను గు ర్తు చేశారు.వీరుల త్యాగాల వల్లే ఈనా డు దేశం శాంతియుతంగా, స్వేచ్ఛ యు తంగా ఉందని తెలిపారు. ప్రపంచంలో భారతీయులందరూ ఎక్కడున్నా ఆగ స్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలా



ఘనంగా జరుపుకుంటున్నా రని ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాండ్రపు వాసుదేవరావు, రెడ్డి అప్పా రావు, రెడ్డి గోపినాథ్, రెడ్డి సత్యం నాయ డు, పంచాయతీ సెక్రటరీ ఉదయశ్రీ, స్కూల్ హెచ్ ఎమ్ గౌరినాయుడు,ఉపా ధ్యాయులు రామారావు, గ్రామపెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు..

## చీరాల వన్ టౌన్ ఎస్సై ప్రతిభకు పురస్కారం

బాపట్ల, ఎల్లో సింగం (ప్రతినిధి)

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన చీరాల వన్ టౌన్ ఎస్ఐ గారపాటి రాజ్యలక్ష్మి కి 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉత్తమ పురస్కారం అందజేశారు. శుక్రవారం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ విభాగంలో శాంతి భద్రతలు కాపాడుటలో ఉత్తమ ప్రతిభ కనబరచిన చీరాల వన్ టౌన్ ఎస్ఐ గారపాటి రాజ్యలక్ష్మి పురస్కారం అందుకున్నారు. వీరిని కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చీరాల శాసనసభ్యులు కొండయ్య అభినందించారు.



# స్త్రీ శక్తి పథకం ఉచిత బస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**సీతంపేట ఆగస్టు 15 (ఎల్లో సింగం)**
పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ లో శుక్రవారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలిసి ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ జరిగిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై జెండా ఊపి మహిళలకు ఉచిత టికెట్ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈమేరకు ఆయన బస్సు కాంప్లెక్స్ నుండి కార్గిల్ జంక్షన్ వరకు బస్సు లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలమహిళలుబాలికలుఉద్యోగినులు విద్యార్థినులు వ్యాపార వేత్తలు ఇలా అందరికీ ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల భద్రత పెరుగుతుందని ఆర్థిక ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల భద్రత పెరుగుతుందని ఆర్థిక భారం తగ్గుతుందని అలాగే ప్రయాణ సౌకర్యం మెరుగు పడుతుంది అని ఎమ్మెల్యేజయకృష్ణపేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళలు ఈ యోజన ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది గొప్ప సహాయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి ఎం తేజోవతి ప్రజా ప్రతినిధులు అధికారులు ఆర్టీసీ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## పతాక ఆవిష్కరణలో ప్రోటోకాల్ పాటించని పంచాయతీ కార్యదర్శి శాంత కుమారి

## స్థానిక సర్పంచ్ కు సమాచారం లేకుండానే కార్యక్రమాన్ని మమా అనిపించిన కార్యదర్శి

# ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ సర్పంచ్ చింతల రాములమ్మ,

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 15 :-**
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం ముసిరాం గ్రామంలో ఆగస్టు 15 పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల రాములమ్మకు ఘోర అవమానం జరిగిందని ఆమె కుమారుడు మాజీ సర్పంచ్ చింతలపైడం నాయుడు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ప్రజా ప్రతినిధులచే పతాక ఆవిష్కరణ చేయించాలనే రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయి అధికారుల స్పష్టమైన ఆదేశాలు ఉన్న ప్రోటోకాల్ పాటించకుండా పతాక ఆవిష్కరణలో మాజీ సభ్యులను గాని ప్రస్తుత పాలకవర్గ సభ్యులకు గానీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాన్ని జరిపించటం తొ పంచాయతీ కార్యదర్శి శాంత కుమారి పై అధికారులకు ఫిర్యాదు చేసేందుకు గ్రామ సర్పంచ్ సిద్దమయ్యారు మరోపక్క శాంత కుమారి ముసిరం పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన దాటి నుండి ప్రజా ప్రతినిధులు సఖ్యతగా మెలగకపోవడం ఒంటెద్దు పోకడలకు పోవడం తాను చెప్పినదే చేయాలి అనేటట్లు వ్యవహరించడం అధికార ప్రతిపక్ష నాయకులకుల తొ పాటు గ్రామస్తులకు శిరోభారంగా మారిందని ఇటువంటి



అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలు కోరుతున్నారు

## క్వీన్ ఎన్ అర్ ఐ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**-స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుందాం**

**-ఎన్ అర్ ఐ, సీఈఓ సింధ్రీ శ్రీనివాసన్**

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**
స్వాతంత్ర్య సముపార్జనలో జీవితాలను బలియాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొనే సమయం స్వాతంత్ర్య దినోత్సవమని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు. ఎన్ అర్ ఐ సీఈఓ సింధ్రీ శ్రీనివాసన్ ఆధ్వ ర్యంలో హాస్పిటల్ ప్రాంగణంలో స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించా రు. ముఖ్య అధితిగా పాల్గొన్న రోటరీ, కా రుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు, హాస్పి టల్ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఏ శ్రావణి లు పతాకావిష్కరణ చేశారు. అ నంతరం జె సి రాజు మాట్లాడుతూ స్వా తంత్ర్య పోరాటంలోని ఘట్టాలను వివ రించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సైనికుల ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
ఎంతోమంది త్యాగమూ ర్తుల ఫలితంగానే భార తదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని బొబ్బిలి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మాజీ సైనిక సంఘం గౌరవధ్యక్షులు మరడ రామినాయుడు ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవళ్ళ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఘనంగా మాజీ సైనికుల కార్యాల యం ఆవరణలో పతా కావిష్కరణ చేసి మాజీ సైనికులు గౌరవ వంద నం స్వీకరించారు. మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీ య గీతాన్ని ఆలపించా రు. ఈ సందర్భంగా సీఐ కటకం సతీష్ కుమార్ మాట్లాడుతూ మాజీ సైనికులు ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు నిర్వ హించడం గణనీయమ ని వారందరినీ అభినం దించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భార త్ ప్రపంచంలోనే ప్రఖ్యా తి గాంచిన దేశాల్లో ఒక టిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం





మాజీ సైనిక సంక్షేమ అధ్యక్షుడు రేవుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. బ్రిటీషు బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకు న్న ఈ రోజు మనందరికీ పర్వదినం. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండా గా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖిం చదగ్గ రోజని తెలిపారు. అలాగే ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో మా జీ సైనికులచే నిర్వహిం చిన వ్యాసరచన పోటీ ల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిల బడిన విద్యార్థినీ విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో వీర మహిళలు, మాజీ సైనికులు, పిల్లలు, పాల్గొన్నారు...

## సార్ సమస్యకు పరిష్కారం చూపండి

### వర్షం పడితే మోకాళ్ళ లోతు నీటితో చెరువును

### తలపిస్తున్న కొత్తవలస జంక్షన్

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 15 :-**



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా కొద్దిపాటి వర్షానికి మోకాళ్ళ లోతు నీరుని చేరి రెండు మూడు రోజులపాటు చిన్నపాటి చెరువును తలపించడంతో ఏర్పాటు ఆ ప్రాంతంలో దుర్గంధం కూడా వ్యర్థజల్లుతోంది ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక వ్యాపారులు ఆ ప్రాంతంలో వర్షపు నీరు పోయేందుకు మురికి కాలువ నిర్మించాలని వినతిపత్రం ఇచ్చారు కానీ ఆ వినతి పత్రంపై అధికారులు నోరు మెదపకపోవడంతో ఈ సమస్య త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉందా లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి ఇదే విధంగా ఈ ప్రాంతంలో నిలుచున్న వర్షపు నీరు పారే సమస్య పరిష్కరించకపోతే ఎస్ కోట విజయనగరం రూట్లలో ఉన్న వ్యాపారస్తులు మురుగునీరు దుర్గంధం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిపై అధికారులు పెద్దమనిషి చేసుకొని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికంగా ఉన్న వ్యాపారులతో పాటు అటు ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులు కూడా కోరుతున్నారు

# ప్రతిభకు పురస్కారాలు







**బాపట్ల, ఎల్లో సింగం ప్రతినిధి)**
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులకు 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు. శుక్రవారం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ విభాగంలో ప్రతిభ కనబరచిన బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఎమ్మార్వో షలీమా .. శాంతి భద్రతలు రెవెన్యూ విభాగంలో ప్రతిభ కనబరచిన బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఎమ్మార్వో షలీమా .. శాంతి భద్రతలు కాపాడుటంలో ప్రతిభ కనబరచిన బాపట్ల డిఎస్పి రామాంజనేయులు.. పట్టణ పరిశుభ్రతలో కృషిచేసిన మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పురస్కారాలు అందుకున్నారు. వీరిని కలెక్టర్ వెంకట మురళి అభినందించారు.

## రామవరం 6వ వార్డులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు (15) ఎల్లో సింగం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని రామవరం 6వ వార్డులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ టెలికాం బోర్డు సభ్యుడు బోదాస్ కనకరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ ఆర్ యూత్ సభ్యులు చంటి, వెంకట్, బన్నీ, సన్నీ, వై.రాజు, పొన్ను, బన్నీ, పెద్దలు మొగిలిశెట్టి నాగేశ్వరావు, కృష్ణారావు, ఎం.సత్యనారాయణ, ఓర్సు సారయ్య, మల్లేష్, జి.కొండయ్య, ప్రశాంతినగర్ మాజీ సర్పంచ్ హలవత్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# ‘సూపర్ సిక్స్’ పథకాలలో ఒకటైన ‘స్త్రీ శక్తి’ పథకం నేటి నుంచి అమలు

**- స్త్రీ శక్తి’ పథకంతో మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం**

**- ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయం గా పల్లె వెలుగు బస్సు స్టీరింగ్ పట్టి పథకానికి శ్రీకారం చుట్టారు**

**- పులివర్తి సుధా రెడ్డి ఉచిత జీరో ఫేర్ టికెట్లు అందజేస్తూ మహిళ లలో నూతన ఉత్సాహాన్ని నింపారు**

**- ఆదా అయిన డబ్బును కుటుంబ అవసరాలు లేదా వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగించుకునే అవకాశం**

**- ప్రభుత్వ బస్సులలో సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడం**

**- చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం**

తిరుపతి రూరల్ ఆగస్టు 15/ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు గొప్ప బహుమతిని అందించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ‘సూపర్ సిక్స్’ పథకాలలో ముఖ్యమైన ‘ స్త్రీ శక్తి’ పథకాన్ని ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన ‘స్త్రీ శక్తి’ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్యంగా మహిళలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, తిరుపతి రూరల్ మండలంలోని ఆర్టీఏ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పల్లె వెలుగు బస్సు స్టీరింగ్ పట్టి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ బస్సులను నారావారిపల్లె, అప్పలాయగుంట, బాకరాపేట మీదుగా యర్రావారిపాలెం వద్ద గల ఓ.ఎస్. గొల్లపల్లి, పాకాలకు మొత్తం 6 బస్సులుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి కూడా పాల్గొన్నారు. ఆమె మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి, వారికి ఉచిత జీరో ఫేర్ టికెట్లు అందజేస్తూ ఉత్సాహాన్ని నింపారు. ఈ ప్రయాణంలో వారు మహిళలతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల పక్షపాతి అని, మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పథకం రోజువారీ కూలీ పనులు, వ్యాపారాలకు వెళ్లే మహిళలకు ఎంతో ఉపయోగపడు తుందని, వారికి ఒక గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే నాని గారు పేర్కొన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వానికి సుమారు 1942 కోట్ల రూపాయల అదనపు భారం పడనుందని ఆయన తెలిపారు. గత పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటినీ సమానంగా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ మహిళల తరపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి వెన్నంటి నిలబడి సహాయం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పథకం ద్వారా 5 రకాల పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులలో వారు





ఉచితంగా ప్రయాణించవచ్చు, ఈ పథకం మహిళలు, ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది. ప్రయాణ సమయంలో చూపించవలసిన గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు ఏదైనా ఒకటి చూపించి మీరు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

# తుడా కార్యాలయంలో వేడుకగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**- అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**- విద్య, వైద్యం, పారిశ్రామిక, వ్యవసా య రంగాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**- ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా తుడా పరుగులు**

**-తుడా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ**

**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

తిరుపతి ఆగస్టు 15/ఎల్లో సింగం

తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.. ఈ వేడుకలకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తుడ వైస్ చైర్మన్ శుభం బాన్సల్ తో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు.. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించి అసువులు బాసిన ఎందరో త్యాగమూర్తులు వారి ప్రాణాలను అంకితం చేసి భారత జాతిని బ్రిటిష్ వారి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కల్పించిన రోజును మనం గుర్తుంచుకోవాలని కోరారు. దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, లాల్ బహదూర్ శాస్త్రి, ఝాన్సీ లక్ష్మీబాయి, లాలా లజపతిరాయ్, చంద్రశేఖర్ ఆజాద్,సరోజినీ నాయుడు, అల్లూరి



సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం నేటి మన స్వేచ్ఛ స్వతంత్రమని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపనలో భాగంగా మన ప్రధాని నరేంద్ర మోడీ విజన్ భారత్ 2047 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని భారతదేశం 100 వ స్వతంత్ర దినోత్సవం నాటికి పూర్తిగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధానంగా దారిద్రరేఖ కు దిగువున వున్నా కుటుంబాలు, యువత, మహిళలు, రైతులు ఈ నాలుగు రంగాల వారు అనే రంగాలలో అభివృద్ధి సాధించి పేదరికన్ని పారదోలడమే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మీకు మనవి చేసుకుంటున్నాము. అందులో భాగంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పేదరిక నిర్మూలనక, విద్య, వైద్య, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని పేదరిక నిర్మూలనక, విద్య, వైద్య, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారికి మనమందరం సహాయ సహకారాలు అందించవలసినదిగా మనవి చేసుకుంటున్నాను. గత పాలకుల అస్తవ్యస్త పాలన మూలంగా తుడా సంస్థ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఇలాంటి తరుణంలో నన్ను సంస్థ అధ్యక్షులుగా నియమించి సుమారు మూడు నెలలు కావస్తోందన్నారు. ఈ సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి తుడా పరిధిలో అందరూ ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకుంటూ ఇప్పటివరకు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేయడం జరిగిందని వివరించారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, రహదారుల మరమ్మత్తులు మరియు నిర్మాణం చేపట్టడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం చేస్తున్నామన్నారు. తుడా చరిత్రలో మొదటిసారిగా తుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు లేఅవుట్లు మరియు భవన నిర్మాణాలకు సంబంధించిన రూల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యులతో కలిసి తొలిసారి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. విజన్ 2047 ద్వారా తుడా పరిధిలోని చెరువులు సుందరీకరణ చేస్తున్నామన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామాలలో మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించడానికి తుడా 10 లక్షల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తుడా సంస్థకు పూర్వైభావాన్ని తీసుకొచ్చే దిశగా సంస్థలోని అధికారులు అందరూ కష్టపడి పనిచేసే సంస్థను మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సైనికా..ఓ..సైనికా. దేశభక్తి గీతం యూట్యూబ్ వీడియోలను విడుదల చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**సైనికా.. ఓ.. సైనికా..దేశ భక్తి గీతం రూప కర్త జయచంద్రను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**




చిత్తూరు ఆగస్టు 15/ఎల్లో సింగం

దేశ సరిహద్దుల్లో సైనికులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని జయచంద్ర అనే యువకుదు రూపొందించిన పైనిగా ఓ సైనిక అనే గీతాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తన కార్యాలయంలో లాంచన%శీ%గా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆగస్టు 15 సందర్భంగా దేశభక్తి గీతాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే వారు చేస్తున్న సాహసాలను ఇంటికి కట్టినట్లు చూపించడం అందుకు తగ్గట్టు గీత రచయిత గేయాన్ని రాయడం పాడడం వంటివి అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. గేయ రచయిత యాక్టర్ దర్శకత్వం వహించిన దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే వారు చేస్తున్న సాహసాలను ఇంటికి కట్టినట్లు చూపించడం అందుకు తగ్గట్టు గీత రచయిత గేయాన్ని రాయడం పాడడం వంటివి అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. గేయ రచయిత యాక్టర్ దర్శకత్వం వహించిన పాటూరి జయ చంద్ర మాట్లాడుతూ స్వతహాగా దేశ భక్తుడని దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను పై తాను స్పందించి వారికి ఒక బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారుఅలాగే దేశ సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈ పాట అంకితమిస్తున్నట్లు కూడా జై చంద్ర తెలిపారు

# నందిగామలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం లాంఛనగా ప్రారంభం



**నందిగామ, ఆగస్టు 15, ఎల్లో సింగం.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం నందిగామ పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై, ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, తంగిరాల సౌమ్య మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో నందిగామ నుండి కంచికచర్ల వరకు ప్రయాణించి, ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "మహిళల ఆర్థిక స్వావలంబన మరియు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ స్త్రీ శక్తి పథకం ఒక మైలురాయి. ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ స్త్రీ శక్తి పథకం ఒక మైలురాయి. ఈ పథకం ద్వారా మహిళలు, బాలికలు ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇది వారి విద్య, ఉద్యోగం వ్యాపార అవకాశాలను మెరుగుపరుస్తుంది," అని పేర్కొన్నారు. ఈ పథకం కింద, రాష్ట్రంలోని మహిళలు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్,సిటీ ఆర్డినరీ, మరియు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, లేదా రేషన్ కార్డు వంటి గుర్తింపు కార్డులను చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ సౌకర్యం కోసం ప్రభుత్వం 6,700 బస్సులను కేటాయించింది, మరియు ఈ పథకం అమలుకు సుమారు 1,950 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. కార్యక్రమంలో భాగంగా, తంగిరాల సౌమ్య స్థానిక మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు, ఈ సందర్భంగా వారు మహిళలతో సంభాషించి, ఈ పథకం వారి జీవనోపాధికి ఎలా ఉపయోగపడుతుందనే దానిపై చర్చించారు. "ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా తమ లక్ష్యాలను సాధించడానికి అవకాశం లభిస్తుంది. ఇది మహిళల స్వేచ్ఛ స్వాతంత్ర్యానికి ఒక గొప్ప అడుగు," అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య,మహిళ వార్డు కౌన్సిలర్లు, కూటమి నేతలు,స్థానిక ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు అనేక మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పథకం అమలుతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సందర్భంగా, నందిగామలోని ఉత్సాహంగా ఉన్నారు. ఈ సందర్భంగా, నందిగామలోని కొత్త బస్టాండ్ సెంటర్ ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఒక గొప్ప అడుగు వేసిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ

**దేవీపట్నం, ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి**
అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండల పరిధిలోని దేవారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మూడు రంగుల మువ్వన్నెల జెండాను దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ...భారతదేశానికి 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి కొట్టడానికి లక్షలాది మంది భారతీయులు ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్,జైపాల్ సింగ్ ముండా,కారం తమ్మన్న దొర,గాం గంటన్న దొర,గాం మల్లు దొర,ఝాన్సీ లక్ష్మీబాయి,గోండు రాణి దుర్గావతి,మొదలైన వారి పోరాట ఫలితమే స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. ఆ పోరాట స్ఫూర్తిని నేటి తరం యువతీ యువకులు కొనసాగించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇదే రోజు దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో గ్రామ పెద్దలు మరియు ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఏపీ ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా



జాతీయ జెండాను కారం రంగారావు దొర,ఇందుకూరుపేట సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర చేతులు మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆగస్టు 15 సందర్భంగా ముఖ్య అతిథులుగా దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కారం రంగారావు దొర,రామకృష్ణ దొర విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లం కామన్నదొర,వార్డు మెంబర్లు,పెసా ఉపాధ్యక్షులు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ మణికంఠ,సచివాలయం సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్,ఎస్ఎంసి చైర్మన్, మహిళలు,యువతీ యువకులు ,ఉపాధ్యాయులు విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# గడిగుజ్జి పాఠశాల లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**సీతంపేట ఆగస్ట్ 15(ఎల్లో సింగం)**



సీతంపేట మండలంలోని గడిగుజ్జి ప్రభుత్వపాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆరిక సుందరరావు విద్యాకమిటీ చైర్మన్ మండంగి శివకుమార్ జాతీయజెండాను ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులుచదివి ఉత్తమ పౌరులుగాఎదగాలన్నారు. విద్యార్థి దశలోనేభవిష్యత్ లక్ష్యాలనునిర్దేశించుకోవాలనివిద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాహాజరైన మాజీ ఎంపీటీసీసభ్యుడు మండంగి ప్రకాశం మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానేభారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని,వారు తమప్రాణాలనుతృణప్రాయంగాభావించి దేశం కోసంపోరాడారని,కోసం ప్రాణాలను పణంగా పెట్టిఅలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణసరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. అనంతరంవివిధ పోటీల్లోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులుప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## స్వేచ్ఛకు, దేశభక్తికి చిహ్నం మువ్వన్నెల జెండా...

# అమరవీరులకు స్మరించుకుంటూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలను గౌరవిద్దాం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
స్వేచ్ఛకు ,దేశభక్తికి చిహ్నం మన ము వ్వన్నెల జెండా అని లోకబందు విద్యా సంస్థలు అధినేత తూముల భాస్కరరా వు అన్నారు. శుక్రవారం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ జిల్లా అధ్యక్షు లు జె సి రాజు,రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీహరి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రోట రీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ము ఖ్య అతిథిలుగా హాజరైన తూముల భాస్కరరావు,బొబ్బిలి ఎస్టీవో పద్మనా భం,జిల్లా అధ్యక్షులు జె సి రాజు లు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భం గా ఎస్టీవో పద్మనాభం మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన స్వా తంత్ర్య సమారయోధులను స్మరించు కుంటూ స్వేచ్ఛా ,స్వాతంత్ర్యాలను గౌర వించుకోవాలని అన్నారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం మన జన్మ హక్కు దానిని కాపాడుకోవ డం మన విధి అని అన్నారు. ఎవరు చేయాల్సిన పనిని వారు నిజాయితీగా, నీతిగా నాణ్యమైనదిగా చేస్తే దేశానికి సేవ చేసినట్లేనని తద్వారా దేశం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని అ న్నారు. దేశ ప్రజలంతా రాజ్యాంగానికి లోబడి దాన్ని పరిరక్షించుకునే స్పృహ కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వేచ్ఛ,స్వా తంత్ర్య ఫలాలు అనుభవించగలమని అన్నారు. ఋషి జూనియర్ కళాశాల వి ద్యార్థులు పాడిన దేశభక్తి గేయాలు ఆక ట్టుకున్నాయి. విద్యార్థులు మువ్వన్నెల జెండాలను ప్రదర్శించి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారు. అనంతరం రోటరీ సభ్యులు భాస్కరరావు,పద్మనాభం లను సత్కరించి జ్ఞాపికలను అందజేశా రు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు, న్యాయవాదులు జయప్రకాశ్, దీపవల్లి, డాక్టర్ సజ్జ అప్పలరాజు, శంకరరావు, చందు,మౌళి,ఋషి కళాశాల విద్యార్థులు సిబ్బంది



పాల్గొన్నారు...

# దేశభక్తితో సమాజ సేవలు అందించాలి... మాజీ సర్పంచ్ కొండ్ల బొజ్జిరెడ్డి



**దేవీపట్నం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి**
పతి ఒక్కరూ దేశభక్తి తో సమాజహిత కార్యక్రమాల్లో పాల్గోవాలని చొప్పకొండ మాజీ సర్పంచ్ కొండ్ల బొజ్జి రెడ్డి హితవు పలికారు. చొప్పకొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నా రు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సే వలు,త్యాగాలు మరువలేనివని అన్నా రు. స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుల ను ఈ సందర్భంగా కొనియాడారు. అం తేకాకుండా స్వతంత్ర్య సమరయోధు లు దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. వీరుల త్యాగాల వల్లే ఈనాడు దేశం శాంతియుతంగా స్వేచ్ఛాయుతంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కత్తుల పండు రెడ్డి, గ్రామ యువత, గ్రామస్తులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి అమలుతో కువిమర్శలు చేసే నోళ్లు శాశ్వతంగా మూతపడతాయి

## ఎమ్మెల్యే బేబినాయన

**- సూపర్ -6 లో కీలక పథకం అమలుతో ముఖ్యమంత్రి మహిళలకు కొత్తవరం అందించారు : బేబినాయన**

**- స్త్రీ శక్తి పథకం ప్రారంభించి, మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే బేబినాయన**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
సూపర్ - 6 లో కీలకమైన స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లు నేడు ప్రారం భించి రాష్ట్ర మహిళలకు కొత్త వరం అందించారని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.
ప్రభుత్వం నేడు సగర్వంగా సంతోషంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభో త్సవంలో భాగంగా బొబ్బిలి ఆర్టీసీ కాం ప్లెక్స్ లో స్త్రీ శక్తి పథకం బస్సును ప్రారంభించిన అనంతరం మహిళల జయజయ ధ్వానాల మధ్య ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బస్సులో ప్రయాణించిన ఎమ్మె ల్యే బేబినాయన మహిళలతో మాట్లాడి పథకంపై వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమ లుతో కువిమర్శలు చేసే వైసీపీనేతల నోళ్లు శాశ్వతంగా మూతపడతాయని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సంధిస్తున్న ప్రజాసంక్షేమ అస్త్రాలతో రాష్ట్రంలోని కొందరు రాజకీయ నిరు ద్యోగులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. మొన్నటికి మొన్న తల్లికి వందనం అమలుతో వైసీపీ నేతలు ప్రజ లమధ్య తిరగలేక తలలు వేలాడేశార న్నారు. నేడు అమల్లోకి వచ్చిన స్త్రీశక్తి పథకంతో ప్రభుత్వంపై కువిమర్శలు చేసే వారి నోళ్లు శాశ్వతంగా మూత పడతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే కొన్నివర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు, తాజాగా ఉచిత బస్సు ప్రయా ణం అందుబాటులోకి తీసుకొచ్చారన్నా రు. స్త్రీశక్తి పథకం అమలుతో ప్రభుత్వం పై ఏడాదికి రూ. 1970 కోట్లవరకు భారం పడుతుందని ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు. పథకం అమలుతో రాష్ట్రం లోని మహిళలందరూ ఇది మా ప్రభు త్వం మంచి ప్రభుత్వమని సంతోషించ డం చూశాక, ముఖ్యమంత్రి ఎందుకు మహిళల సంక్షేమానికి అధికప్రాధాన్యత ఇస్తారో అర్థమైందన్నారు. మహిళల సం తోషం..సంక్షేమం.. ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు ఎన్ని పథకాలైనా అ మలు చేస్తారని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆడబిడ్డలు కూటమి ప్రభు త్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల ని, ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.
అంతే కాకుండా, ప్రధాన పుణ్యక్షేత్రాలు అయిన తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం,ప్రధాన పుణ్యక్షేత్రాలు అయిన తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ఆలయాలకు వెళ్లాలనుకున్నా



బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేని వారే అధికమని, ఇకపై మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లి వచ్చేందుకు అవకాశం కలగనుందని అన్నారు. మహిళలకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ వంటి 5 రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే ,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, బొబ్బిలి నియో జకవర్గం జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ మరిశర్ల రామారావు నా యుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ ,మున్సి పల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశంలో ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం పోరాడి సాధించిన ఫలితమే భారతదేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించుచున్నాము...రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వల్

రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి
శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ వివిధ శాఖల అధికారులతో సిబ్బందితో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నొక్వాల్ మాట్లాడుతూ ఈ రోజున ప్రస్తుతం 79 వ స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. మన దేశం అభివృద్ధి చెందాలంటే భారతీయులందరూ కలిసికట్టుగా మన భారతదేశం అభివృద్ధి చెందే విధంగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మన గిరిజన ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలందరూ కలిసికట్టుగా అభివృద్ధి పరచుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించాలని గిరిజన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. మన భారతదేశంలో రాజ్యాంగం ద్వారా



వెనకబడిన తరగతులు వారందరికీ రిజర్వేషన్ ఫలాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సిల్దారులు శివ, సరిత, సీనియర్ సంపాదకులు అలెగ్జాండర్, చంటి, రామకృష్ణ, దాసు, అశోక్ , నగేష్, మణికంఠ, ఎం. విజయ్, శాంతి, యూనిష్ వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు ఎంపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు ఆగస్టు 15/ఎల్లో సింగం
చిత్తూరు, లక్ష్మీ నగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి , మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాలను సమర్పించి, ఘన నివాళు లర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. జాతి రత్నాల బాటలో నడిచి దేశ సేవకు అంకితమవుతానని నినదించారు.



# 79వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, ఆగస్టు 15, ఎల్లో సింగం
నందిగామ పట్టణంలోని పదవ వార్డులో జైహింద్ హాస్పిటల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంతో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ హృదయస్పర్శిగా మాట్లాడారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ “ఈ రోజు మనం స్వేచ్ఛగా శ్వాసిస్తున్నామంటే, అది మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితం. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి అనేక మంది వీరులు తమ ప్రాణాలను అర్పించి, బ్రిటిష్ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేశారు. వారి ఆశయాలను స్మరించుకుంటూ, మనం ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి మరియు దేశాభివృద్ధికి కృషి చేయాలి,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది, యువత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.”స్వాతంత్ర్యం అనేది కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, సమాజంలో సమానత్వం, విద్య, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబనను సాధించడం కూడా. మనం అందరం కలిసి ఒక బలమైన, సమృద్ధమైన భారతదేశాన్ని నిర్మించే దిశగా పనిచేయాలి,” అని



ఉద్ఘాటించారు. జైహింద్ హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం, స్థానిక సమాజంలో దేశభక్తి మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. చివరగా, శ్రీమతి తంగిరాల సౌమ్య గారు అందరినీ జాతీయ జెండాను గౌరవించాలని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. “జై హింద్!” అనే నినాదంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక ప్రజానీకం, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగన్నాధపురం గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ ,ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుప తిరావు, స్కూల్ చైర్మన్ జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పిల్లలతో కలిసి దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుం టూ, వారి ఆత్మీయ త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలని అందరూ సంకల్పం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొద్దల పద్మ మాట్లాడుతూ గ్రామ అభి వృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు...

# శ్రీ శక్తి బస్సు పథకాన్ని ప్రారంభించిన -పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం మన్యం జిల్లా,ఆగస్టు 15ఎల్లో సింగం:**
రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి బస్సు పథకాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర పార్వతీపురంలో ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం వందలాది మంది మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో బస్సు పథకాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హామీ ఇచ్చారంటే అమలు చేసి తీరుతారని మరోసారి రుజువు చేసినట్లు గుర్తు చేశారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు సైకో ఫోటో ఉండేదని ఇప్పుడు ఏ ఒక్కరి ఫోటో లేకుండా హక్కుదారులు ఫోటోలు రాజముద్ర మాత్రమే ఉన్నాయని వెల్లడించారు.బస్సు పథకంలో పైసా ఖర్చు లేకుండా రాష్ట్రమంత మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని ఈ పథకం మహిళలకు చంద్రబాబు ఇచ్చిన ఆడబిడ్డ కానుకగా ఎమ్మెల్యే ఏ ఒక్కరి ఫోటో లేకుండా హక్కుదారులు ఫోటోలు రాజముద్ర మాత్రమే ఉన్నాయని వెల్లడించారు.బస్సు పథకంలో పైసా ఖర్చు లేకుండా రాష్ట్రమంత మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని ఈ పథకం మహిళలకు చంద్రబాబు ఇచ్చిన ఆడబిడ్డ కానుకగా ఎమ్మెల్యే వెల్లడించారు.రాష్ట్రంలో



ఎక్కడ నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని 8500 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం బస్టాండ్ నుండి కారాడవలస వరకు బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించారు.



సొంతంగా టిక్కెట్ తీసుకుని ఎమ్మెల్యే బస్సులో ప్రయాణించడంపై మహిళలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలుగుబిల్లి సచివాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**ఆలుగుబిల్లి, . కోట15ఎల్లోసింగం ప్రతినిధి**
మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆలుగుబిల్లి గ్రామ సచివాలయం సర్పంచ్ బోనీ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో సచివాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర రావు,మాజీ సర్పంచ్ బిల వెంకటేశ్వర్లు, రాయవరపు సత్యం (మాస్టర్), గొంప రామసింహాద్రి నాయుడు రిటైర్డ్ %జతీశీ% పాల్గొన్నారు. సచివాలయం అడ్మిన్ పంచాయతీ కార్యదర్శి అప్పారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జాతీయ గీతం వందేమాతరం ఆలపించిన అనంతరం జెండా వందనం చేసి జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతం జనగణమణ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మాజీ చైర్మన్ రాయవరపు రామసత్యం (సత్తిబాబు )చివాలయం



సిబ్బంది మహిళా పోలీసు, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు ఇతర నాయకులు, పాల్గొన్నారు.

## నందిగామ పురపాలక సంఘ కార్యాలయములో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక



**నందిగామ ఎల్లో సింగం**
నందిగామ పురపాలక సంఘ కార్యాలయములో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ క్రిష్ణ కుమారి ఆవిష్కరించారు. అదేవిధంగా స్వాతంత్ర సాధనకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి అసువులు బాసిన జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, బ్రిటిష్ వారిపై పోరాడి సాధించుకున్న స్వేచ్ఛా ,సమానత్వాలనుమన రాజ్యాంగం కల్పించింది అని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది , కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.

## ఐటిడిఏ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సీతంపేట ఆగస్ట్ 15(ఎల్లో సింగం)**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఐటిడిఎలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుశుక్రవారం నిర్వహించారు .ఈమేరకు పాలకొండఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు.తొలుత ఎమ్మెల్యేతో పాటు సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని



రంగాలలో ముందు ఉండి సామాజికసేవలో అలవరుచుకోవాలని కోనియాడారు. కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అన్ని వసతులు అందించేందుకు ముందు ఉంటుందన్నారు. విద్యార్థులు చదువులు తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఒచినబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవోరామ్మోహన్ రావు, ఎఎంసి చైర్మన్ సంధ్యారాణి, ఎంపిడిఒకె.సత్యం ఇంఛార్జి పడాల భూదేవి సవర తోట మొఖలింగం హిమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య భారతం అభివృద్ధి విద్యతోనే సాధ్యం ?

### మాజీ ఎమ్మెల్యే శంబంగి

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
విద్యార్థులంతా క్రమశిక్షణతో నాణ్యమై న విద్యను అభ్యసించి ఉన్నత చదువు లు చదవడంతో స్వతంత్ర భారతదేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని మండలంలోని పక్కి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుక ల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉ న్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.అనంతరం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎందరో త్యాగమూర్తులు ప్రతిఫలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని ఈ రోజున అలాంటి మహానుభావులను ప్రతి ఒక్క భారత పౌరులు బాధ్యతగా స్మరించు కోవాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు.అదేవిధంగా పాఠశాలలో చదివిన 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతి ఉత్తీర్ణులైన ప్రథమ,ద్వితీయ శ్రేణి విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

# సిరి స్మెల్టర్లులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ....

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
బొబ్బిలి పట్టణంలోని గ్రోత్ సెంటర్లో సిరి స్మెల్టర్లు లో శుక్రవారం స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఈఓ యస్. వెంకటేశ్వ రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు అనంతరం ఆయన మాట్లాడు తూ మనకు స్వేచ్ఛను.గౌరవాన్ని గుర్తు చేసే మహెూత్సవం అని దేశభక్తుల త్యా గ ఫలితమే ఈ స్వేచ్ఛ జీవనము అన్నా రు.మనమందరం అభివృద్ధి దిశగా నడి పించాలని ఐక్యతను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎం. మోహన్ రావు, స్టోర్ ఇన్ ఛార్జ పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, మెకానికల్ ఇంజనీర్ ఎస్ లోకేష్ ,ఎలక్ట్రికల్ ఇన్ ఛార్జ్ బి సురేష్, షిఫ్ట్ ఇన్ ఛార్జ్ టి ఈశ్వ రరావు, ఎస్ వో బి. జగన్నాథం,పి.సా యికృష్ణ. డి. సీఈఓ యస్. వెంకటేశ్వ రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు అనంతరం ఆయన మాట్లాడు తూ మనకు స్వేచ్ఛను.గౌరవాన్ని గుర్తు చేసే మహెూత్సవం అని దేశభక్తుల త్యా గ ఫలితమే ఈ స్వేచ్ఛ జీవనము అన్నా రు.మనమందరం అభివృద్ధి దిశగా నడి పించాలని ఐక్యతను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ జీవనము అన్నా రు.మనమందరం అభివృద్ధి దిశగా నడి పించాలని ఐక్యతను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎం. మోహన్ రావు, స్టోర్ ఇన్ ఛార్జ పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, మెకానికల్ ఇంజనీర్ ఎస్ లోకేష్ ,ఎలక్ట్రికల్ ఇన్ ఛార్జ్ బి సురేష్, షిఫ్ట్ ఇన్ ఛార్జ్ టి ఈశ్వ రరావు, ఎస్ వో బి. జగన్నాథం,పి.సా యికృష్ణ. డిసాయికుమార్, సతీష్ . విజయ్ సింగ్ ఆఫీస్ సిబ్బంది, కార్మికు లు, పాల్గొన్నారు..



# రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన

## రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పార్వతీపురం మన్యం జిల్లాఎల్లో సింగం:** సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్దమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించిన తరువాత మనం సాలూరులో ప్రారంభించడం సంతోషంగా ఉంది అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్దమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు అని తెలిపారు.





# కడపోళ్లం సార్ మాకెందుకు తెలియదు

- **ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పై ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఓ మహిళ స్పందన**
- **ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తూ.. మహిళల స్పందన తెలుసుకుంటూ.. ముందుకు సాగిన దగ్గుపాటి**
- **సాటి ప్రయాణికుడిలా ఆర్టీసీ బస్టాండులో కలియతిరిగిన దగ్గుపాటి**
- **స్త్రీ శక్తి పథకంపై ప్రతి మహిళ మోములో సంతోషం కనిపిస్తోందన్న దగ్గుపాటి**
- **మహిళల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది**



కడపోళ్లం సార్... ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి మాకు ఎందుకు తెలియదు... ఇది కడప జిల్లాకు చెందిన ఒక మహిళ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వద్ద స్పందించిన తీరు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో స్త్రీ శక్తి పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లతో కలిసి ఆయన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే దగ్గుపాటి, పూల నాగరాజులు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, చైర్మన్ నాగరాజు తో కలిసి మరికొన్ని బస్సుల్లో ప్రయాణం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రతి మహిళను పలుకలుస్తూ స్త్రీ శక్తి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒక మహిళ తాను ఇటీవల డీఎస్సీ రాసానని... ఎన్నో ఏళ్లుగా దీనికోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో కూడా ఉచితంగా ప్రయాణిస్తున్నానని చెప్పారు. అలాగే కడప జిల్లాకు చెందిన ఒక మహిళను మీరు ఎక్కడికి వెళ్తున్నారని.. పలకరించగా కడప అని సమాధానం చెప్పారు. మీకు స్త్రీ శక్తి పథకం గురించి తెలుసా అని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీయగా... కడపోళ్లం సార్ మాకెందుకు తెలియదు అంటూ ఆమె సమాధానం ఇచ్చారు. పులివెందులలో మీ వాళ్ళు ఓటు వేశారా అని దగ్గుపాటి మరో ప్రశ్న అడిగారు. 40 ఏళ్ల తర్వాత మా వాళ్లంతా అక్కడ ఓటు హక్కు వినియోగించుకున్నారు సార్ అంటూ ఆమె సమాధానం చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తున్నారంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి సార్ అంటూ ఆమె సమాధానం చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తున్నారంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి బస్టాండ్ ఆవరణంలో కలియతిరిగారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అక్కడే ఒక టీ స్టాల్ లో ప్రయాణికులతో టీ తాగుతూ... స్త్రీ శక్తి పథకం గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆయన ఇలా ప్రయాణికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ పథకం అమలు చేయడం వలన ప్రతి మహిళ మోములో సంతోషం కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి మహిళల ఆర్థిక స్వాలంబన కోసం, వారిని సమాజంలో పురుషులతో సమానంగా రాణించేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూతనందిస్తున్నారన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని అన్నారు. ముఖ్యంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఉన్న మహిళలకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ ఎంతో మంది పేద మధ్యతరగతి వర్గాల వారు ప్రతినిత్యం ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తుంటారని.. దీనివలన వారికి ఆర్థిక భారం కూడా పడుతోందన్నారు. ఇప్పటినుంచి వారికి నెలకు 1500 నుంచి 3వేల రూపాయల వరకు మిగిలే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అందుకే ప్రతి మహిళ ఈ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

## ఉత్తమ ఆర్డీవో గా రామ్మోహన్ రావుకు అవార్డు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :** ఉత్తమ ఆర్డీవో గా బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఎంపికయ్యారు.
బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ సమస్యలు పరిష్క రించడానికి విశేష కృషి చేయడంతో ప్రభుత్వం ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. శుక్రవారం విజయనగరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చేతుల మీదగా అవార్డును అందుకున్నారు.

## ఉత్తమ తహసీల్దార్ గా అవార్డు...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :** బొబ్బిలి తహసీల్దార్ ఎం శ్రీను రెవెన్యూ సేవలు అందించ డంలో మంచి కృషి చేయడంతో ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. శుక్రవారం విజయనగరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ లు తహసీల్దార్ ఎం శ్రీను కు అవార్డును అందజేశారు...

## ఉత్తమ కమిషనర్ గా రామలక్ష్మి...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :** బొబ్బిలి పురపాలి కల్లో ప్రజలకు అంది స్తున్న సేవలకు గుర్తింపుగా ఉత్తమ కమి షనర్ గా బొబ్బిలి పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి శుక్రవారం జరిగిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ అంబే ద్కర్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరించిన కొత్తగూడెం ఏరియా వైస్, ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 15 ఎల్లో సింగం ప్రతినిధి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానీయులు త్యాగ ఫలితంగా ఈరోజు మనం స్వాతంత్రం సాధించుకోవడం జరిగిందని. భారతదేశమంతటా ఒక గొప్ప పండగలగా కుల మాతలకు పార్టీలకతీతంగా ఈ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తించుకొని ఈ యొక్క జెండా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. అందరు కూడా ఆ మహనీయులు చూపిన మార్గంలోనే సత్ప్రవర్తనతో న్యాయమైన మార్గంలో జీవితంలో ముందుకు పోవాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా రామవరం కాంగ్రెస్ కమిటీ వారు నూతనంగా కొత్తగూడెం ఏరియా వెంకటేష్ గని ప్రాజెక్ట్ సెక్రటరీగా ఎన్నికైన జెట్టి మోహన్ కు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు హర్సింగ్ జానీ పాషా హుస్సేన్ భాయ్ బాబురావుమల్లారపు కొమరయ్య,నారాయణ పురుషోత్తం పేంటీ రెడ్డి శ్రీనివాస్ లాల్ మొహమ్మద్ నాగేశ్వరరావు నజీర్ రాజ్ ,గౌస్ ,కుమార్ ,రాజేశ్వర్ రావు,సకినాల సమ్మయ్య,పోషం శ్రీనివాస్ బబ్బులు ,పవన్,ఈశ్వర్,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# ధన్బాద్ గ్రామపంచాయతీ లో 79వ స్వాతంత్ర్య వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సునీల్ ఆధ్వర్యంలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(15) ఎల్లో సింగం
చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో. 79 వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ముందుగా స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల ఫోటోలకు గ్రామ పెద్దలు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం. గొల్ల మల్లయ్య జాతీయ. జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనలో మనం 200 సంవత్సరాలు బానిసలుగా మగ్గడం జరిగింది. వారి వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి మన ఖనిజ సంపదను మొత్తం కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా మార్చుకున్న తరుణంలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు , మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి, దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేయడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయడం వంటివి ప్రతి పౌరుడు చేయాలనే సూచించారు. ఈ కార్యక్రమానికి.సునీల్, నగేష్, కీర్తి కుమార్, శ్రీరాములు, సాయి, శేఖర్, భాస్కర్ రావు, మల్లయ్య, జె రాందాస్, శంకర్, సూరిబాబు, కీర్తి రవీందర్, ఈశ్వర్, హరిబాబు, డాక్టర్ రాము, జే భాస్కర్, శీను, భాస్కర్, డేవిడ్, నందన్, రచ్చ రవి, నరేష్, ప్రశాంత్ బాబు, ప్రేమ్ కుమార్ నాయక్, శ్రీదేవి నాయక్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, తులసి, పద్మ, తార, ఈశ్వరమ్మ, రాజ్యలక్ష్మి, సిహెచ్ తులసి, ఆకుల తులసి, పీహెచ్ భవ్య, కె ఉమా, అశ్విని, శారద, లక్ష్మి, పర్వీన్, తరణి చోటు, తదుపరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
పట్టణంలోని బొబ్బిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బేబినాయన పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉద్యోగులు విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఆవిర్భవించనిందని ఈ దశగా ప్రధాన నరేంద్ర మోడీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన సాగి స్తోందని వెల్లడించారు. శత్రు దేశాలు భయపడేలా మన శక్తి సామర్థ్యాలు పెరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో చంద్రబాబు సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత శక్తివం తమైనదిగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీల అమలు చేసి రైతులు కార్మికులు ఉద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. ఈకార్య క్రమంలో తహసీల్దార్ ఎం, శ్రీను, డిప్యూ టీ తహసీల్దార్ లు,ఆర్ఐ కొల్లి రామ్ కు మార్ ,వీఆర్వోలు, రేషన్ డీలర్ లు, పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 5 రాష్ట్రస్థాయి ఆహార నాణ్యత పరీక్షా కేంద్రాలు



అమరావతి,
ప్రజల ఆరోగ్యదాయక జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో సుమారు రూ.86 కోట్లతో 5 ఆహార నాణ్యతా పరీక్షా కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ. 20 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నామని చెప్పారు. ఈ కేంద్రాల్లో సమకూరే అత్యాధునిక యంత్ర పరికరాల ద్వారా ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారని చెప్పారు. వీటిల్లో తిరుమల, విశాఖలలోని ల్యాబొరేటరీ నమూనాల పరీక్షలు మరో నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్. ఎస్ ఎస్ ఎ.ఐ) తో కుదిరిన ఒప్పందం మేరకు ఈ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు.

# ఉత్తమ తహసీల్దార్ గా అవార్డు...



పార్వతీపురం,15ఎల్లోసింగం ప్రతినిధి :
పార్వతీపురం తహసీల్దార్ సురేష్ రెవెన్యూ సేవలు అందించడంలో మంచి కృషి చేయడంతో ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. శుక్రవారం పార్వతీపురం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో మంత్రి గుమ్మడి సంధ్యా రాణి , జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం %మీనా% విజయ్ చంద్ర లు తహసీల్దార్ సురేష్ కు అవార్డును అందజేశారు...

# ఉత్తమ డిప్యుటీ తహసీల్దార్ గా అవార్డు...



విజయనగరం కొత్తవలస,15 ఎల్లో సింగం ప్రతినిధి
కొత్తవలస డిప్యుటీ తహసీల్దార్ సునీత రెవెన్యూ సేవలు అందించడంలో మంచి కృషి చేయడంతో ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. శుక్రవారం విజయనగరం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో మంత్రి కొండపల్లి. శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్,జిల్లా %ఖ్రా% వకుల్ జిందాల్ డిప్యుటీ తహసీల్దార్ సునీత కు అవార్డును అందజేశారు...

# ఎక్సైజ్ కమీషనరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

## -పతాక ఆవిష్కరణ గావించిన నిషాంత్ కుమార్



అమరావతి,
ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ శాఖ కమీషనర్ కార్యాలయం ఆవర ణలో79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు . కమిషనర్ నిషాంత్ కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గత సంవత్సరం సాధించిన ప్రధాన విజయాలను ఐదు నిమిషాల ఆడియో–విజువల్ ప్రదర్శించారు. మంచి పని తీరు ప్రదర్శించిన 193 అధికారులు, సిబ్బందికి కమెండేషన్ అవార్డులు అందజేయబడ్డాయి. కమిషనర్ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామ సైనికుల త్యాగాలను గుర్తు చేశారు ఒకే కమాండ్ లైన్ పున:స్థాపన, కమ్యూనిటీ రిజర్వేషన్లతో కొత్త షాప్ పాలసీ, నాణ్యమైన, సరసమైన మద్యం అందజేత, నవోదయం 2.0 కింద 50 శాతం జిల్లాలను నాటు సారా రహితం గా మార్చడం, డిజిటల్ ఎఫ్ ఐ ఆర్ , ఎక్సైజ్ యాప్, క్యూ ఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ వంటి శాఖ పరమైన అంశాలను వివరించారు.రాహుల్ దేవ్ శర్మ 14 జిల్లాలు ఇప్పటికే నాటు సారా రహితంగా ఉన్నట్లు గుర్తుచేసి, మిగతా జిల్లాలకూ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్ డి పి ఎల్ మద్యం ప్రవాహాన్ని నియంత్రించిన ఫీల్డ్ అధికారుల కృషిని ప్రశంసిస్తూ, ప్రజల సహకారం మరియు నిరంతర ఎన్‌ఫోర్స్‌మెంట్ అవసరాన్ని వివరించారు. కార్యక్రమం పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సేవ చేయడం అనే ప్రమాణంతో ముగిసింది. మరోవైపు విభాగం కాంటిజెంట్ రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ లో కార్యక్రమంలో ప్రదర్శన చేసి, విభాగానికి గౌరవం తెచ్చింది. అడిషనల్ కమిషనర్ ఎం. దేవా కుమార్, జాయింట్ కమిషనర్లు అనసూయా దేవి, అరుణ రావు, ఒ ఎస్ డి ఏ. చంద్రశేఖర్ నాయుడు, ఏపిబిసిఎల్ జిఎం షరన్ కుమార్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతదేశ స్వాతంత్రం కోసం అసువులు బాపిన త్యాగమూర్తులను ఎప్పటికప్పుడు గుర్తుంచుకునే బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉంది

## రంపచోడవరం శాసన సభ్యురాలు,లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి



**రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి**

:శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట.సింహాచలం,రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్, డీఎఫ్ఓ రవీంద్ర ధామ,రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.అనంతరం జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న అభివృద్ధి పథకాల వివరాలను రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ జాతి పితా మహాత్మా గాంధీ తోపాటు ఎందరో మహానుభావులు దేశం కోసం ఉప్పు సత్యాగ్రహం చేసి శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కులమతాలకు అతీతంగా ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించారని ఆమె గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి సర్వత్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నాయని ఆమె తెలిపారు.

కొండపోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు అడవి హక్కుల చట్టం ద్వారా 19.816 మంది రైతులకు 65.096 ఎకరాలకు భూమికి పట్టాలు మంజూరు చేసి ఒక్కొక్కరికి ప్రతి సంవత్సరం 20,000 రూపాయల చొప్పున ఏర్పాటుచేసి మూడు విడతలలో మొదటి విడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎక్కడికక్కడ అంబులెన్సు ఏర్పాటు చేసి ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని మలేరియా ప్రభలకుండా డ్రోన్ల ద్వారా ప్రతి గ్రామంలో మలేరియా స్ప్రేయింగ్ చేయించి దోమల నివారణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఏజెన్సీలో గిరిజన విద్యార్థుల కొరకు 59 ఆశ్రమ పాఠశాలలు,213 జిపిఎస్ పాఠశాలలు,11 గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాలు, 5 గురుకుల పాఠశాలలు, 6 గురుకుల కళాశాలు, 5 ఏకలవ్య పాఠశాలల ద్వారా 26117 మంది విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో 61013 కుటుంబాలకు ఇప్పటివరకు 30800 కుటుంబాలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలిన కుటుంబాలకు త్రాగునీటి సౌకర్యం కొరకు 44 పనులు పురోగతిలో ఉన్నవని 638 పనులు టెండర్ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. పీఎం జన్మన్ పథకం కింద 15 పనులకు గాను రూ. 58.00 లక్షల అంచనా వ్యయంతో మంజూరు కాబడి పనులు అన్నియు పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు.

ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సీసీ డ్రైనేజీలు ,%ఔదీవీ% రోడ్లు, కల్వట్లు,కమ్యూనిటీ హాల్ లు , వివిధ రకాలైన పనులు 824 లక్షల రూపాయల వ్యయంతో మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు 94 పనులు పూర్తికాబడినవని మిగతా పనులు పురోగతిలో ఉన్నావని ఆమె తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం గ్రాండ్ కింద సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నేస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీస్ వంటి 115 పనులకు 2,889.14 లక్షల వ్యయం తో మంజూరు కాబడి ఇప్పటివరకు 33 పనులు పూర్తి చేయబడినవని 54 పనులు పురోగతిలో ఉన్నవని అదేవిధంగా 25 పనులకు గాను ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యతలో భాగంగా %ూ××దీ% గ్రాంట్ ద్వారా ఇప్పటివరకు ఆయా మండలాలలో మొత్తం 40 పనులకు రూ. 7020.50 లక్షల అంచన విలువలతో చేపట్టిన 22 పనులు 2498.80 లక్షల ఖర్చుతో ప్రారంభించబడిన వివిధ దశలలో ఉన్న 16 పనులు ప్రారంభం కావలసి ఉన్నదని ఆమె తెలిపారు. నాబార్డ్ నిధులతో మూడు రోడ్లకు రూ.2160.00 లక్షల అంచన విలువతో మంజూరు కాబడిన పనులు అభివృద్ధి చేయబడినవి అని ఆమె తెలిపారు. పీఎం జన్మన్ గ్రాంట్ కింద 18 రోడ్లకు రూ. 4496.00 లక్షల అంచన విలువతో మంజూరు కాబడిన 8 అగ్రిమెంట్ దశలలో ఉన్నవి 9 పనులు పురోగతిలో ఉన్నవి అదేవిధంగా రెండు బ్రిడ్జిలు 17 రోడ్ల మంజూరు కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఏపీ ఈపీడీసీఎల్ విభాగంలో పీఎం జన్మన్ పథకం కింద రూ.1227.00 లక్షల అంచనా వ్యయంతో 3937 విద్యుత్తు లేని గృహాలకు విద్యుత్తీకరణ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

గిరిజన సంక్షేమ ఇంజనీర్ విభాగం ద్వారా రూ. 3.96 కోట్ల అంచనా విలువలతో 18 గోకులం షెడ్లు పూర్తి చేయడం జరిగిందని రూ.18.60 కోట్లతో 31 మల్టీపర్పస్ సెంటర్లు మంజూరు 10 పూర్తి కాగా 21 మల్టీపర్పస్ సెంటర్లు త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. సీసీడీపీ పథకం ద్వారా రూ.7.35 కోట్లతో 3 ఏకలవ్య మోడల్ రెసిడెన్సి భవనాలు మంజూరు 2 పూర్తి కాగా 1 ఈ సంవత్సరం ఆగస్టు నాటికి పూర్తవుతాయని అదేవిదంగా రూ.1.19 కోట్ల వ్యయంతో 9 పనులు ఏడు అంగన్వాడి కేంద్రాలు, రెండు జిపిఎస్ భవనాలు, వివిధ దశలో ఉన్నవని ఆమె తెలిపారు.

ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 132.50 కోట్ల వ్యయంతో 93 రహదారులు మంజూరు కాగా 31 రోడ్డు పనులు పూర్తి అయ్యాయని మిగతావి పురోగతిలో ఉన్నవి రూ. 24.45 కోట్లతో 7 వసతి గృహాలు టెండర్ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు.టీఎంఎంసీ ద్వారా ఆకు మామిడి కోట నుండి మారేడుమిల్లి 0.30 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. 248 రోడ్లు లేని ఆవాసాలకు రూ. 618.89 కోట్ల వ్యయం తో రోడ్ల ఏర్పాట్లకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు.102 భవనాలు లేని పాఠశాలలకు రూ.16.10 కోట్లతో పునర్నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు.

గృహ నిర్మాణ సంస్థ ద్వారా పి ఎం ఏ వై పథకం ద్వారా 2998 గృహాలకు గాను 692 పూర్తి కాబడినవని 2306 గృహాలు వివిధ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా గృహాలు లేని పివిటిజీల లబ్ధిదారులను సర్వే ద్వారా గుర్తించి 5301 మందికి గృహాలు మంజూరు చేయడం జరిగిందని 155 గృహాలు పూర్తికాబడినవని మిగిలిన గృహాలు వివిధ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా మూడు రోడ్ల పనులకు అంచన విలువ 53.47 కోట్ల రూపాయలతో 54.40 కిలోమీటర్ల పొడవు గల రహదారులు చేపట్టి అన్ని పనులు పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు. బీపి హెచ్ యూ ద్వారా ఇందుకూరుపేట నందు రూ. 50.00 లక్షలతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అభివృద్ధి చేయుటకు ఎంతగానో కృషి చేస్తున్నాయని ఆమె అన్నారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా మహిళా సంఘాలు స్వయం ఉపాధి కల్పించే విధంగా ఎక్కడికి అక్కడ తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్లో 9733 మంది రైతులకు 4031 క్వింటాల వరి విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.1717 మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించడం జరిగిందని ఆమె అన్నారు. గిరిజన రైతుల దగ్గర కొనుగోలు చేసిన వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఎప్పటికప్పుడు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

చిన్న నీటిపారుదల శాఖ ద్వారా 77 పంచాయతీ చెరువులు,344 ఆనకట్టలు,16 చెక్ డాములు, 29 సుమారుగా 51089.34 ఎకరాల ఆయకట్టకు రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఐటీడీఏ పరిధిలో రాజోవొమ్మంగి,రంపచోడవరం,వై. రామవరం మండలాలలో 11 పనులకు గాను 50.71 లక్షలకు పరిపాలన ఆమోదం ఇచ్చి ఉన్నారని 8 పనులు పూర్తికాగా మిగతా పనులు పురోగతిలో ఉన్నావని ఆమె అన్నారు. రాజోవొమ్మంగి,రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి మండలంలో 19 పనులకు గాను రూ. 390.20 లక్షలకు గాను ప్రతిపాదనలో పరిపాలన ఆమోదం నిమిత్తం సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు.

ఉద్యానవన శాఖ ద్వారా జీడిమామిడి పెంపుదల విస్తరణలో భాగంగా 1,03,420 జీడిమామిడి మొక్కలు 1150 ఎకరాలకు మొక్కలు అందించడం జరిగిందని 24,160 సీతాఫలం మొక్కలను 151 ఎకరాలకు మొక్కలు అందించడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లి,వేటమామిడి లో ఉన్న హార్టికల్చర్ నర్సరీలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక హెక్టారుకు 479 రబ్బర్ మొక్కల చొప్పున మొత్తం 200 హెక్టార్లకు రబ్బర్ బోర్డు ద్వారా రబ్బర్ మొక్కలు అందించడం జరిగిందని అదేవిధంగా 5000 ఎకరాలకు ఏరియా ఎక్స్పెన్సియేషన్ లో భాగంగా ముఖ్యమంత్రి వారి ఆధ్వర్యంలో రబ్బర్ బోర్డు మన ఐటీడీఏ ఎం ఓ యూ చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చింతూరు రంపచోడవరం డివిజన్లో 11 మండలాలలో ఉమ్మడి ప్రభుత్వం ద్వారా పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి ఉపయోగపడే విధంగా అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యతో విద్యను అందించి రానున్న రోజుల్లో చదువుకున్న ప్రతి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముందుగా మార్చ్ ఫాస్ట్ లో 12 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజ్ ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యతో విద్యను అందించి రానున్న రోజుల్లో చదువుకున్న ప్రతి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముందుగా మార్చ్ ఫాస్ట్ లో 12 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజగిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ హై స్కూల్ ఇర్ల పల్లి కి, రెండవ ప్రైజ్ ఏపీ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ బాలికలు రంపచోడవరం వారికి, మూడవ ప్రైజ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ముసురుమిల్లి పాఠశాలకు అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో 15 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజ్ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల బాలికలు ఇర్ల పల్లికి, రెండవ బహుమతి డీఎడ్ కాలేజ్ రంపచోడవరం విద్యార్థులకు, మూడవ బహుమతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల బాలికలు రంపచోడవరం వారికి కమిటీ ద్వారా ఎంపిక చేసి మార్చ్ ఫాస్ట్ అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అదేవిధంగా ఏజెన్సీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఉత్తమ సేవలందించిన ఉత్తమ సేవలందించిన 145 మంది అధికారులకు సిబ్బందికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను శాసనసభ్యురాలు వారి చేతి మీదుగా ఎస్టీ కమిటీ చైర్మన్ వారి చేతుల మీదుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా సబ్ కలెక్టర్ వారి చేతుల మీదుగా డీఎఫ్ఓ వారి చేతుల మీదుగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వారి చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి పాత్రికేయ మిత్రులందరికీ హృదయపూర్వకంగా ముఖ్య అతిథులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కె. శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్,ఏపీవో జనరల్ డి ఎన్ వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, డి ఎల్ డి వో కె. కోటేశ్వరరావు, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు , ఎంపీటీసీ ఉలవల లక్ష్మి,ఏడిఎం అండ్ హెచ్ ఓ డేవిడ్, ఏపీ డి వెలుగు దేగలయ్య, జిసిసి డిఎం జయశ్రీ, ఉపాధి హామీ పథకం ఏపీడి బి సత్యనారాయణ, సిడిపిఓ కే ఉమా, ఏపీ ఈపీడీసీఎల్ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియల్, పీహెచ్ఓ దేవదానం, స్థానిక నాయకులు పెంటపాటి అనంత మోహన్ , వై నిరంజనీ దేవి, అడబాల బాపిరాజు, చవలం బాపిరాజు, పి సురేష్, బి వెంకన్న, డిప్యూటీ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, భవాని, నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, బి ఎస్ కుమార్, శ్రీనివాసరావు, పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కలిమికోట కృష్ణ, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్,ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె ఆశ్రిత

- పీ4లో భాగంగా 25 కుటుం బాలను దత్తత తీసుకున్న దగ్గుపాటి అశ్రిత
- మంత్రి పయ్యావుల, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం
- మున్సిపల్ కార్యాలయంలో దగ్గుపాటి అశ్రితకు ఘనంగా సన్మానం
- అశ్రితను అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

అనంతపురం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకొచ్చారు.ఇప్పటికే 25కుటుంబాలను కూడా ఎంపిక చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అందరికంటే ముందుగాఈకార్యక్రమంపై స్పందించడవేంకాకుండా 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకు రావడాన్ని ప్రభుత్వం గుర్తించింది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ చేతులో మీదుగా దగ్గుపాటి అశ్రితకు ప్రశంసా పత్రం అందజేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ అశ్రితను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, నియోజకవర్గ టిడిపి నాయకులు ఆమెను అభినందించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా దగ్గుపాటి అశ్రితకు సన్మానం చేశారు. నగరంలో పీ4 కార్యక్రమంపై మొట్టమొదటగా స్పందించినందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలా స్వామి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. దగ్గుపాటి అశ్రిత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చిన్న వయసులోనే గొప్ప నిర్ణయం తీసుకున్నారనిప్రసంశించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు స్ఫూర్తిగానే తాను 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకు వచ్చానని దగ్గుపాటి ఆశ్రిత అన్నారు. పీ4 కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన తండ్రి దగ్గుపాటి ప్రోత్సాహం వలనే ముందుకెళ్తున్నానని..ఆయన సహకారంవలనేఇదంతా సాధ్యమవు తోందని దగ్గుపాటి అశ్రిత తెలిపారు.



# ప్రజాస్వామ్యమే ప్రగతికి మార్గం

## రంగన్నగూడెంలో జరిగిన 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలలో వెల్లడించిన సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాల కృష్ణారావు

తన ఇరుగు పొరుగు దేశాలు ఆర్థిక, రాజకీయ అస్థిరతలతో సతమవుతూ ఉంటే, భారతదేశం మాత్రం స్థిరమయిన ప్రగతితో దారి దీపంలా నిలుస్తుందని రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రంగన్నగూడెం గ్రామంలో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దశ దిశ నిర్దేశంతో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుగారి సూచనలతో ఈ రోజు ఉదయం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, పి.ఎ.సి.యస్ కార్యాలయంలో చైర్మన్ కనకవల్లి శేష గిరిరావు, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యస్.యమ్.సి ఛైర్మన్ నత్తా అబ్రహాం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రంగన్న గూడెం నుండి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల ప్రాణత్యాగాలతో లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి పౌరునిపైనా ఉందన్నారు. విద్యార్ధినీ విద్యార్థులు సమరయోధుల స్ఫూర్తితో దేశ ఉజ్వల భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథ రామయ్య, డైరెక్టర్లు సముద్రాల రామయ్య, గండి శ్రీనివాసరావు గ్రామ ప్రముఖులు పల్లగాని వీరాంజనేయులు,కసుకుర్తి వెంకటశాస్త్రులు, మొవ్వా వేణుగోపాల్, కాట్రు పాపారావు, కసుకుర్తి రాధాకృష్ణమూర్తి, కసుకుర్తి



అర్జునరావు, పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, ధోమవరపు బాబురావు, అలుగుల ఆనందబాబు, కసుకుర్తి వేణు బాబు, మందపాటి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పి. కృష్ణ కాంత్, పి.ఏ.సి.ఎస్ కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి, స్కూల్ హెచ్.ఎమ్. గుమ్మడి జాస్మిన్ రాణి, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ కసుకుర్తి రంగామణి, 90% పైన హాజరు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు యం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ నగదు బహుమతులు ప్రజాప్రతినిధుల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 79 అడుగుల భారీ మువ్వెన్నుల జెండా తో "హర్ గర్ తిరంగా" ర్యాలీని నిర్వహించి గ్రామంలో దేశభక్తిని ప్రదర్శించారు.

# సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో ఘనంగా 79వ స్వాతంత్ర వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 15 ఎల్లో సింగం ప్రతినిధి:
స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి చే పతాక ఆవిష్కరణ జరిగినది అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు చే దేశ భక్తి తో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియాస్ మరియు బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# 27వ సారి రక్తదానం చేసిన బృందావన్...

మచిలీపట్నం::
ఆగస్టు :15 బీఎల్లో సింగం న్యూస్



మచిలీపట్నం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యవతిఅనే మహిళ కు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం అవ్వడం తో, వారి బంధువులు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ వారిని సంప్రదించడం జరిగింది. రక్తం కావాలి అని చెప్పగానే చల్లపల్లి పద్మావతి హాస్పిటల్ లో కాంపౌండర్ (స్వచ్ఛ కార్యకర్త) గంధం బృందావన్ నేను ఇస్తాను అంటూ స్వచ్ఛందంగా మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. నిత్యం వృత్తిరీత్యా బిజీగా ఉంటూ, తన అమూల్యమైన టైము లెక్కచేయకుండా 27 సార్లు రక్తదానమ్ చేసి, మరెంతో మందిని రక్తదానమ్ కోసం ప్రోత్సహిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్న బృందావనం మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ గ్రూప్ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నాము...
మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్.

# పెదగెద్దాడలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు





రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి

79 వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రంపచోడవరం మండలం పెదగెద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారతమాత వేషధారణతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల వద్ద మండల విద్యాశాఖ అధికారి నాగ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తీరందాసు వీరబాబు జాతీయ జెండా ఎగురవేశారు. వీరబాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేయడం చాలా ఆనందంగా ఉందని అంతేగాక పాఠశాలలోని పిల్లలందరూ శ్రద్ధగా విద్యా బుద్ధులు నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరి తల్లిదండ్రులకు, గురువులకు అలాగే భారతదేశానికి మంచి పేరు తేవాలని 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాలైనా - దళితులకు స్వాతంత్ర్యం ఇంకా రాలేదు

రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను నిలువరించండి – మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు చారేంద్ర ఆగస్టు 15 ను బ్లాక్ డే ప్రకటించారు

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ చారేంద్ర ప్రకటించిన ప్రకటనలో, "స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా, దళిత వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం ఇంకా అందలేదు" అని పేర్కొన్నారు

2023 – 2025 మధ్య రాష్ట్రంలో చోటుచేసుకున్న దళితులపై దాడులు:

**1. 2023 – పిఠాపురం ఘటన (కాకినాడ జిల్లా)**

పిఠాపురం మండలంలో, దళిత కుటుంబం భూమి వివాదంలో పైన కులాల చేత దాడికి గురైంది. మహిళలపై దాడులు, ఆస్తి ధ్వంసం జరిగింది. కేసులు నమోదు అయినప్పటికీ, ఇప్పటికీ న్యాయం పూర్తి కాలేదు.

**2. 2024 – లక్ష్మిపేటా మాసాకర్ (లక్ష్మీపేట, వంజంగి మండలం,** శ్రీకాకుళం జిల్లా)

2012 జూన్ 12న జరిగిన ఈ మాసాకర్‌లో 4 మంది దళితులు ప్రాణాలు కోల్పోయారు. 2024లో కూడా ఈ కేసుకు సంబంధించిన పూర్తి న్యాయం జరగలేదు. బాధిత కుటుంబాలు న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తున్నాయి.

**3 .2024 –అనకాపల్లి జిల్లా ఘటన**

అనకాపల్లి పట్టణంలో, దళిత బాలుడిని చిన్న కారణంతో పై కులాల వారు పబ్లిక్‌గా దాడి చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగా, నిందితులు బెయిల్ మీద బయటకు వచ్చి బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నారు.

**4. 2025 –విశాఖపట్నం ఘటన**

విశాఖపట్నం నగర పరిధిలో, దళిత వర్గానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణం అడ్డుకోవడానికి స్థానిక ప్రభావశీలులు అక్రమంగా దాడి చేశారు. పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు నిరసనకు దిగారు.

**మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు చారేంద్ర డిమాండ్లు**

రాష్ట్రంలో దళితులపై జరిగిన అన్ని దాడులపై సమగ్ర న్యాయపరమైన విచారణ జరపాలి. బాధితులకు తక్షణ నష్టపరిహారం మరియు భద్రత కల్పించాలి. దళితులపై దాడులు జరిగితే, ప్రత్యేక కోర్టులు వేగంగా విచారణ జరిపి, 6 నెలల్లోపే శిక్ష విధించేలా చట్టాలు అమలు చేయాలి.

ఆంధ్రప్రదేశ్‌లో దళితుల రక్షణ కోసం ప్రత్యేక రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం దళితుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తక్షణం తీసుకురావాలి.

8. పార్లమెంటులో ప్రత్యేక బిల్లు: దళితుల కు ప్రత్యేక రాష్ట్రం కోసం. దళితుల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలి, తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకునే స్వాతంత్ర్యం ఉండాలి.

10. ఇలా జరిగిన దాడులపై సమగ్ర విచారణ, %బాజ/సా౼చా౼తీశీఎ్ఙఅవం ౼చాఎ్% కింద కఠిన చర్యలు తీసుకోవాలి.

11. పేద దళిత కుటుంబాలకు పునరావాసం, ఆర్థిక సాయం, న్యాయ సహాయం అందించాలి.

12. ఆంధ్రప్రదేశ్ కాస్ట్ సర్వే 2024 తక్షణ ఫలితాలను పబ్లిక్‌గా ప్రకటించాలిబీ సంక్షామ నియోజకావకాశాలను పెంచేందుకు ఆధారంగా ఉపయోగించాలి.




**ప్రత్యేక డిమాండ్:**

దళితుల హక్కులు, భద్రత, అభివృద్ధి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాదాసు చారేంద్ర డిమాండ్ చేశారు

# నరసరావుపేట పట్టణంలోని స్థానిక 28వ వార్డులోని సచివాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నరసరావుపేట శాసనసభ్యులు డాబిచదలవాడబిఅరవిందబాబు గారి ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణ 28వ వార్డు ప్రెసిడెంట్ రామిశెట్టి శోభనాదీశ్వరరావు (బుజ్జి) గారి ఆధ్వర్యంలో 28వ వార్డు సచివాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ టీడీపీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ గారు పాల్గొన్నారు. సచివాలయం అడ్మిన్ భూలక్ష్మి గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జాతీయ గీతం వందేమాతరం ఆలపించిన అనంతరం జెండా వందనం చేసి జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని 28వ వార్డు నాయకులు ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతం జనగణమణ గేయాన్ని ఆలపించారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేషెంట్ కు రక్తదానం



మచిలీపట్నం:: ఆగస్టు :15: ఎల్లో సింగ్ న్యూస్

బందరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిరువూరి సురేష్(34) అనే వ్యక్తి కి ప్లేట్లెట్స్ తగ్గి అత్యవసరంగా %దీంజవ% బ్లడ్ అవసరమని డాక్టర్లు చెప్పగా వారు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించారు. ఆ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న చల్లపల్లి %బాక్ర్రా% పూర్వ విద్యార్థి జిలాని వెంటనే స్పందించి రక్తదానం చేశారు . జిలాని రక్త దానం చేయడం ఇది 3 వ సారి .ఈ సందర్భంగా పేషెంట్ తాలూకా బంధువులు రక్త దాత జిలాని మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఎస్ ఆర్ కె టి స్కూల్ లో జెండా ఆవిష్కరించిన ఆర్మీ అధికారి

## ఎస్ ఆర్ కేటి పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన స్కూల్ డైరెక్టర్స్ రామరాజు హాతీరం ప్రిన్సిపాల్ స్వర్ణ






కొత్తగూడెం ఆగస్ట్ 15( )

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేదర బస్తీలో గల ఎస్ ఆర్ కే టి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మీ అధికారి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న హానిఫ్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించినారు. కార్యక్రమానికి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించినారు ఈ సందర్భంగా ఆర్మీ అధికారి మాట్లాడుతూ మీరు కూడా మంచిగా చదువుకొని ఆర్మీ సైనికులుగా కాకుండా ఆర్మీ అధికారులుగా ఉండాలని వారిని కోరారు. చిన్ననాటి నుండి నాగోల్ ఒకటి నేనెప్పుడూ పెద్ద అవుతాను ఎప్పుడు ఆర్మీ కి వెళ్తాను అని ఆర్మీ డ్రస్సు నేనెప్పుడూ వేసుకుంటాను అని నాకు అనిపించేది చివరికి నేను అనుకున్నది సాధించాను 16 సంవత్సరాల లోనే నేను ఆర్మీకి వెళ్లడం జరిగింది. పదో తరగతి కాగానే నేను ఆర్మీ లోకి వెళ్లడం సైనికుడిగా జాయిన్ అవ్వడం జరిగింది మీరు అలా కాదు ప్రతి ఒక్కరూ ఆర్మీ అధికారిగా తయారు కావాలని వారు అన్నారు. మా డాడీ ఎప్పుడు అంటూ ఉండేవారు. సెవెన్ మెడల్స్ తీసుకోవాలని కానీ నేను పట్టుదలతో 11 మెడల్స్ సాధించాను రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు కూడా అందుకున్నను ఉగ్రవాది కనిపిస్తే చాలు చంపేయాలి ఒకటే టార్గెట్ అది కూడా నేను కంప్లీట్ చేశాను. సెవెన్ మెడల్స్ తీసుకోవాలని కానీ నేను పట్టుదలతో 11 మెడల్స్ సాధించాను రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు కూడా అందుకున్నను ఉగ్రవాది కనిపిస్తే చాలు చంపేయాలి ఒకటే టార్గెట్ అది కూడా నేను కంప్లీట్ చేశాను. అందరూ బాగా చదవాలి ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ లలో ఉద్యోగాలు మీరు సంపాదించాలని వారు అన్నారు. నాకు కూడా ఒక కొడుకు ఒక కూతురు ఉన్నది వారిని కూడా ఆర్మీకి కచ్చితంగా పంపిస్తానని వారు పిల్లల తెలియజేసినారు. ఒక సందర్భంలో ఉగ్రవాదులు ఎదురుగా ఐదుగురు రావడం జరిగింది కానీ నేను ఒక్కడినే ఉన్నాను అయినా కూడా నేను ఎలాగు చనిపోతాను కానీ వారిని నేను చంపాలని నిర్ణయించుకొని ధైర్యంగా ముందుకు వెళ్లడం జరిగింది వారి వద్ద ఏకే 47 ఉన్నాయి కానీ నా దగ్గర రైఫల్ మాత్రమే ఉన్నది ఆయన కూడా ధైర్యంగా ఎదుర్కొని ఇద్దరిని కాల్చి వేయడం జరిగింది అని వారన్నారు. ఈ సందర్భంగా నాకు వీర చక్ర అవార్డు అందజేసినారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రామరాజు హతీరామ్ పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మన జాతిపిత కరంచంద్ గాంధీ భారతదేశానికి స్వతంత్రం 1947 ఆగస్టు 15వ తారీఖున తీసుకురావడం జరిగింది. ఎందరో త్యాగాల ఫలితమే ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని వారన్నారు. ఈ సందర్భంగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన స్కూల్ యాజమాన్యం. స్వాతంత్రం ఎలా వచ్చిందో ఆనాడు మనం ఏ విధంగా కష్టాలు అనుభవించామో పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే టి సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు జాతీయ పతాక ఆవిష్కరణ



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగ్ న్యూస్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈరోజు విజయనగరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్

కూటమి ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్న "స్త్రీ శక్తి" పథకమును ఈరోజు విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించడం జరిగింది.

# స్త్రీ శక్తి పథకం ఉచిత బస్ ను ప్రారంభించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి

ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ ఆగస్టు 15 ఎల్లో సింగం

డోన్ డిపోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గౌరవనీయ డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.సూపర్ సిక్స్ పథకంలో భాగంగా డోన్ బస్టాండ్‌లో జరిగిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన, జెండా ఊపి మహిళలకు ఉచిత టికెట్ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మహిళలు, బాలికలు, ఉద్యోగినులు, విద్యార్థినులు, వ్యాపార వేత్తలు ఇలా అందరికీ ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల భద్రత పెరుగుతుందని, ఆర్థిక భారం తగ్గుతుందని, అలాగే ప్రయాణ సౌకర్యం మెరుగవుతుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకష్ రెడ్డి పేర్కొన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళలు ఈ యోజన ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది గొప్ప సహాయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, %=జ% సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి మహిళ సద్వినియోగపర్చుకోవాలి....

## రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి

రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి



: శుక్రవారం రంపచోడవరం స్థానిక బస్టాండ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకానికి రంపచోడవరం శాసన సభ్యురాలు లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు సౌకర్యానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసనసభ్యురాలు లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా సూపర్ సిక్స్ పథకాలకు అమలుపరిచే భాగంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు వయసుతో పని లేకుండా రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే విధంగా ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ బస్సు కండక్టర్లకు చూపించి ఎక్కడినుండి ఎక్కడికి వెళుతున్నది తెలియజేసి ఉచిత బస్ టికెట్ తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా కొన్ని ఘాట్ రోడ్లలో నిబంధనల ప్రకారం అనుమతి ఉండదని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఏ మహిళ అయినా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ బస్సులలో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించవచ్చని ఆమె అన్నారు. ముందుగా రంపచోడవరం శాసనసభ్యురాలు లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ వేదమంత్రాలతో పురోహితులతో కొబ్బరికాయలు కొట్టి ఉచిత బస్సు ప్రయాణానికి ప్రారంభించారు. అదేవిధంగా మహిళలతో ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన కొంతమంది మహిళలతో శాసనసభ్యులు మాట్లాడడం జరిగింది. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ నుండి రంపచోడవరం శాసన సభ్యురాలు లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మహిళలతో ఉచిత ప్రయాణం ప్రారంభోత్సవ సందర్భంగా బస్సులో ప్రయాణం చేయడం జరిగింది. అదేవిధంగా ఉచిత బస్ ప్రయాణ టికెట్లను శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ఉచిత బస్ టికెట్లు మహిళలకు ఎక్కడినుండి ఎక్కడికి వెళుతున్నది టికెట్ వీరి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కె. శ్రీనివాస యాదవ్, జోష్నా , పి శ్రీనివాసు,జిసిసి డైరెక్టర్ జీడి సునీత, మాజీ శాసనసభ్యులు కోసూరి కాశీ విశ్వనాథ సత్యనారాయణ రెడ్డి, చిన్న బాబు రమేష్,ఎపీఓ జనరల్ డిఎన్వి రమణ, స్థానిక నాయకులు పెంటపాటి అనంత మోహన్, వై నిరంజని దేవి, అడబాల బాపిరాజు, చవలం బాపిరాజు, సలాది బాపిరాజు, సూర్యనారాయణ,పాము అర్జునుడు, కారం సురేష్, సర్పంచ్ వంతల అచ్చయమ్మ, పి. సురేష్, పంద చెల్లన్నదొర, కారం సింహాచలం, గణపతి, రామచంద్రరావు, సీఐ అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## 'స్త్రీ శక్తి'-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చీరాల బస్టాండ్ నందు మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు



'స్త్రీ శక్తి'-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చీరాల బస్టాండ్ నందు మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు బాపట్ల పార్లమెంట్ సభ్యులు ప్యానల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు మరియు తెలుగుదేశం పార్టీ బాపట్ల అధ్యక్షులు %ఊ% బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ గారు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు మరియు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు, ఏపీఎస్ఆర్టీసీ చీరాల మేనేజర్ గారితో కలిసి ప్రారంభించాను.
ఇది మంచి ప్రభుత్వం.. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం..మొన్న దీపం
నిన్న తల్లికి వందనం

## చేయి,చేయి కలుపుదాం...
## స్వచ్ఛ జగ్గంపేట నియోజకవర్గం సాధిద్దాం...
## పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి

రంపచోడవరం ఆగస్టు 15 (ఎల్లో సింగం ప్రతినిధి



పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావని సాధన కోసం రాజకీయాలకతీతంగా అందరు నాయకులు, గ్రామపెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గ్రామాల సాధన కోసం పారిశుధ్య కార్యక్రమాలను ఒక ఉద్యమంలా చేయాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతో ఉందని పాటంశెట్టి సూర్యచంద్ర స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం వద్ద రోడ్డు మీద చెత్త కుప్పలతో నిండి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ దుర్గంధంతో కూడిన చెత్త పోగులు కాకుండా పూలు,పండ్ల మొక్కలతో స్వాగతం పలికేలా ఆహ్లాదకరంగా ఉండాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి సహకారంతో స్వచ్ఛ గ్రామాల సాధన కోసం ప్రతి శనివారం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని సూర్యచంద్ర తెలిపారు.

## జైహింద్ ఆస్పటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం పదవ వార్డు నందు శుక్రవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన జైహింద్ హాస్పిటల్ ను కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు హాస్పిటల్ యాజమాన్యం మరియు సిబ్బందికి శుభాకాంక్షలను తెలియజేశారు

## నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా హాస్పిటల్ చైర్మన్

నందిగామ ఎల్లో సింగం



గోపిశెట్టి యశ్వంత్ ఆశం భావన కనపర్తి అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు నందిగామ లో నూతనంగా ప్రారంభించిన జైహింద్ హాస్పిటల్స్ ఫారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య వారి తో పాటుకలిసి పాల్గొన్న నందిగామ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in